www.prajapaksham.in
ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
ఆదివారం | 08 | మార్చి | 2026
పేజీలు : 8

13 నుంచి సిపిఐ రాష్ట్రస్థాయి వర్క్‌షాప్

-ప్రజాప్రతినిధులకు రెండు రోజుల శిక్షణా శిబిరం

ప్రజాపక్షం/ ఖమ్మం : భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పక్షాన ఎన్నికైన కార్పొరేటర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లకు రెండు రోజుల పాటు రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్ నిర్వహించనున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని సుగుణ గార్డెన్స్‌లో 13వ తేదీ ఉదయం 10 గంటలకు వర్క్‌షాప్‌ను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రారంభించనున్నారు. మొదటిగా డాలర్ పుట్టుక ప్రాధాన్యత, మారకపు విలువ, బడ్జెట్‌పై అవగాహన అంశాన్ని ఆయన బోధించనున్నారు. ప్రారంభ కార్యక్రమానికి సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ కె. నారాయణ, జాతీయ కార్యదర్శులు పల్లా వెంకటరెడ్డి, కె. రామకృష్ణ, జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ, సిపిఐ సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్‌పాషా లు హాజరుకానున్నారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు 73, 74 రాజ్యాంగ సవరణలు, రాజ్యాంగ బద్ధత, స్థానిక సంస్థల ప్రాధాన్యత అనే అంశంపై మాడబూసి శ్రీధర్ బోధించనున్నారు. మధ్యాహ్నం రెండు గంటలకు ప్రజాస్వామ్యంలో స్థానిక సంస్థల పాత్ర అనే అంశంపై ప్రో॥ కోదండరాం, సాయంత్రం నాలుగు గంటలకు స్థానిక సంస్థలు కమ్యూనిస్టుల పాత్ర అనే అంశంపై ప్రో॥ హరగోపాల్ బోధించనున్నారు. 14న ఉదయం 10.30కు భారతదేశ సమైక్య విధానం స్థానిక సంస్థలకు నిధుల కేటాయింపు వివక్ష అనే అంశంపై పరకాల ప్రభాకర్, ప్రభుత్వాలు చట్టాల దుర్వినియోగం అనే అంశంపై ప్రో॥ ఖాసీం లు బోధించనున్నారు. 14న మధ్యాహ్నం మూడు గంటలకు ప్రజాప్రతినిధులుగా కమ్యూనిస్టుల పాత్ర అనే అంశంపై ప్రో॥ నాగేశ్వర్ బోధించనున్నారు.

ప్రగతికి ఆమె సోపానం

-నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం



ప్రజాపక్షం/ ఖమ్మం : మహిళా అభ్యుదయంతోనే దేశాభ్యుదయం ముడిపడి ఉన్నది. ఏడున్నర దశాబ్దాల స్వాతంత్ర భారతంలో క్రియాశీలక రాజకీయాల్లోనూ, సామాజిక, ఆర్థిక రంగాల లోనూ మహిళలు రాణిస్తున్నారు. అన్ని విషయాలలో పోటీకి సై అంటున్నారు. ఆడ పెత్తనం అని వెటకారపు మాటలు విన్నచోటనే కోటాను కోట్ల టర్నోవర్ కలిగిన సంస్థలను ఎటువంటి ఒడుదుడుకులు లేకుండా నిర్వహిస్తూ శెభాష్ అనిపించుకుంటున్నారు. ముఖ్యంగా పాలన రంగాలలో వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకుని పాలనపై తమదైన ముద్ర వేస్తున్నారు. గతంలో మహిళలు పదవీ బాధ్యతలు స్వీకరించిన ప్రత్యక్ష, పరోక్ష పెత్తనం పతులదే ఉండేది. కానీ ఇప్పుడు తీరు మారుతూ వచ్చింది. పాలనపరమైన విషయాలలో స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకుని అమలు చేస్తున్నారు. సామాజిక కోణంలో ఆలోచించినప్పుడు మహిళా లోకం ఇప్పటికీ ఇబ్బందులు ఎదుర్కొనక తప్పడం లేదు. లైంగిక వేధింపులు 21వ శతాబ్దంలోనూ కొనసాగుతున్నాయి. వేధింపుల కారణంగా మానసిక క్షోభ అనుభవిస్తూ జీవితాన్ని గడుపుతున్న వారు ఎందరో. ఇదే సందర్భంలో కొందరు హింసాత్మక ఆలోచనలు మొత్తం మహిళా లోకానికి అపకీర్తిని తెచ్చిపెడుతున్నాయి. వరుస ఘటనలు సర్వత్రా చర్చనీయాంశం అవుతున్నాయి. మహిళలు ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్య, వైజ్ఞానిక రంగాల్లో పురోగతి సాధించినప్పుడే దేశం అన్ని రంగాలలోనూ ప్రగతి బాటలో పయనిస్తుంది. పాశ్చాత్య విష సంస్కృతి అన్ని రంగాలపై తన ప్రభావాన్ని చూపినట్లుగానే మహిళ లోకంపై కూడా తన ప్రభావాన్ని చూపుతుంది. సాంప్రదాయాలు మహిళల పురోగమనానికి అడ్డుకాదన్న భావన బలపడాలి. అదే సందర్భంలో సాంప్రదాయాల మాటున మహిళలను ఓ స్థానానికే పరిమితం చేయడం అన్నది సరైంది కాదు. జనాభాలో సగ భాగం కలిగిన మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే దేశం సర్వతోముఖాభివృద్ధి సాధ్యమవుతుంది. దేశ ప్రగతికి ఆమె సోపానం అన్న విషయాన్ని నిరంతరం గుర్తెరిగి కేవలం మహిళా దినోత్సవ కార్యక్రమాలకు పరిమితం కాకుండా మహిళా అభ్యున్నతి కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలి.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగ ం చేసుకోండి
- ఎంఎల్ఏ కూనంనేని
- ప్రజాపాలన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎంఎల్ఏ

ప్రజాపక్షం/ కొత్తగూడెం : ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్యులు కృషి చేయాలని, ప్రభుత్వం ద్వారా ప్రజా పాలనలో భాగంగా అందిస్తున్న ఉచిత వైద్యాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కొత్తగూడెం ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు అన్నారు. ప్రజాపాలనప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శనివారం సుజాతనగర్ పిహెచ్‌సిలో కలెక్టర్ అంకిత్‌తో కలిసి ఆయన మిగతా 2లో..

విద్యా శాఖలో జిల్లాను ఆదర్శంగా నిలపాలి

-పదవ తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించాలి
-హెచ్ఎం, ఎంఈవోలతో కలెక్టర్ సమీక్ష

2లో

ఉపాధ్యాయునికి దేహశుద్ధి

-పోలీసులకు అప్పగింత

ప్రజాపక్షం/ఖమ్మం : విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఓ ఉపాధ్యాయునికి దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించిన ఘటన ఖమ్మం నగరంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే... ఖమ్మం నగరంలోని ఖాజీపుర పాఠశాలలో హిందీ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న అర్షద్‌పాషా పాఠశాలలో బాలికలను వేధిస్తున్నాడు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు పాఠశాలకు వచ్చి సదరు ఉపాధ్యాయున్ని నిలదీశారు. ఉపాధ్యాయుని తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ దేహశుద్ధి చేశారు. మిగతా 2లో..

గెలుపు పెట్టుబడి మంచిదే..

- కొందరు కౌన్సిలర్లకు కలిసి వస్తున్న రిటర్న్‌గిఫ్ట్స్
- ప్రసన్నం చేసుకునే పనిలో వ్యాపారులు
- చర్చనీయాంశంగా మారిన ప్రజాపక్షం కథనాలు

ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ : ఇటీవల జరిగిన ఏదులాపురం మున్సిపాలిటీ ఎన్నికల్లో చోటు చేసుకున్న డబ్బు పంపిణీపై ప్రజాపక్షం దినపత్రిక పతాక స్థాయిలో వరుస కథనాలు ప్రచురిస్తున్న విషయం విధితమే. అలాగే ఆడిట్లో జరుగుతున్న మిగతా 2లో..

విద్యా శాఖలో జిల్లాను ఆదర్శంగా నిలపాలి

ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : విద్యాశాఖలో ఖమ్మం జిల్లాను రాష్ట్రానికి ఆదర్శంగా నిలపాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శని వారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో హైస్కూల్ హెడ్ మాస్టర్లు, ఎంఈవోలతో విద్యాశాఖపై కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టర్‌గా బాధ్యత తీసుకున్న తర్వాత అధికంగా ప్రాథమిక విద్యపై దృష్టి సారించడం జరిగిందన్నా రు. విద్యాశాఖ పనితీరులో ఖమ్మం జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉందని తెలిపారు. 99 రోజుల ప్రణాళిక కట్టుదిట్టంగా నిర్వహించ డంతో పాటు రాబోయే పదవ తరగతి పరీక్షల్లో ప్రభుత్వ విద్యా సంస్థ లకు చెందిన విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేలా కృషి చేయాల న్నారు. 99 రోజుల కార్యాచరణలో భాగంగా మార్చి ఆరు నుంచి 15 వరకు పారిశుధ్య నిర్వహణ ప్రధాన అంశంగా చేపట్టామని, ప్రతి పాఠ శాలలో పనికి రాకుండా ఉన్న పాత సామగ్రిని, కంప్యూటర్, రిజిస్టర్లు డిస్పోజ్ చేయాలని కలెక్టర్ సూచించారు. పారిశుధ్య నిర్వహణ కోసం ప్రత్యేకంగా రూ. 70 లక్షలు ప్రభుత్వ పాఠశాలలకు నిధులు అందిస్తు న్నామన్నారు. ప్రతి పాఠశాలలో ఫైల్ నిర్వహణ క్లీన్‌గా ఉండాలని, మరుగుదొడ్లలో ఎటువంటి సమస్యలు ఉన్న పరిష్కరించాలని, ప్రతి పాఠశాలకు ఉన్న సామగ్రి, ఆస్తుల వివరాలు సంక్లిష్టంగా రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. మార్చి 14 నుంచి ఏప్రిల్ 13 వరకు పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగ తులు నిర్వహించాలన్నారు. 99 రోజుల కార్యాచరణ ముగిసే నాటికి జిల్లాలో వంద శాతం విద్యార్థులకు ఆధార్, అపార్ నెంబర్ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. మధ్యాహ్న భోజనాన్ని హెచ్ఎంలు, ఉపా ధ్యాయులు తరచూ పరిశీలించాలన్నారు. ఎప్రీ చైల్డ్ రీడ్స్ ద్వారా విద్యా ర్థుల విద్యా ప్రమాణాలు గణనీయంగా మెరుగయ్యాయని తెలిపారు. అనంతరం హాజరు తక్కువగా ఉన్న పాఠశాలల వారీగా కారణాలు తెలు సుకుంటూ భవిష్యత్తులో మెరుగైన పనితీరు చూపించాలని కలెక్టర్ ఆదే శించారు.ఈ సమావేశంలో డిఈవో చైతన్యజైని, విద్యాశాఖ ప్లానింగ్ కో ఆర్డినేటర్ సిహెచ్ రామకృష్ణ, సిఎంవో ప్రవీణ్, మండల విద్యాశాఖాధికా రులు, హెడ్ మాస్టర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

గెలుపు పెట్టుబడి మంచిదే..

(మొదటిపేజీ తరువాయి)

అవకతవకలను వెలుగులోకి తీసుకువచ్చింది. అడ్డగోలు వ్యవహారాలకు అక్షరరూపాన్ని అందించి పెట్టుబడి బారెడు ఆడిట్లో మూరెడు, ఓట్లు @32కోట్లు వంటి పదునైన విమర్శనాత్మక స్టోరీలను ప్రచురించింది. ఇవి వాట్సప్, ఫేస్‌బుక్, వార్డు కౌన్సిలర్ల గ్రూపులో చెక్కర్లు కొట్టడంతో వైరల్‌గా మారాయి. ఈ నేపథ్యంలో కథనాలు తీవ్ర చర్చనీయాంశం అయ్యాయి. ఇప్పటికే వ్యాపారులు రెవెన్యూ ప్రాంతాలు కలిగిన కొంద రు వార్డు కౌన్సిర్లను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డట్లు గుసగుసలు విన పిస్తున్నాయి. ఇందుకు బలం చేకూరేలా ఆయా కౌన్సిలర్ల ఇండ్ల వద్ద సాగుతున్న హడావుడే నిదర్శనంగా నిలుస్తుంది. ఇలా మరక మంచిదేలే లాగా గెలుపులో పెట్టుబడి మంచిదే అన్న చందంగా మారింది.

కొందరు కౌన్సిలర్లకు కలిసి వస్తున్న రిటర్న్‌గిఫ్ట్స్..

లక్షల రూపాయలు వెచ్చించి, ఎన్నికలలో గెలిచిన కొందరు కౌన్సిలర్లకు అప్పుడే రిటర్న్స్ మొదలైనట్టుగా ఆరోపణలు వినవస్తున్నాయి. అలాగే అభివృద్ధి పనులు, కాంట్రాక్టులు కలిసి వచ్చే అంశాలుగా చర్చలు వినిపి స్తున్నాయి. ఎలాగో పెద్ద ఎత్తున డబ్బులు పెట్టాము కనుక వార్డుల్లో రావాల్సిన నిధులు, రిటర్న్‌గిఫ్ట్స్ మలుచుకోవాలని తమ స్నేహితుల వద్ద చర్చించినట్లు తెలిసింది. కానీ ప్రజాసేవ అనే పేరుతో వ్యక్తిగత ప్రయోజ నాలు ముందుకు వస్తే అది ప్రజాస్వామ్యానికి మంచిది కాదు. ప్రజలు నమ్మకంతో ఇచ్చిన పదవిని నిజాయితీగా వినియోగించుకోవడం ప్రజా ప్రతినిధి భాధ్యత. ఇలాంటి పరిస్థితుల్లో పారదర్శకత చాలా అవసరం. నిధులు ఎలా? వినియోగిస్తున్నారనే విషయాల్లో ప్రజలకు స్పష్టత ఉండాలి. అప్పుడు మాత్రమే ప్రజాస్వాయ్య వ్యవవస్థపై ప్రజల నమ్మకం మరింత బలపడుతుంది.

తీవ్ర చర్చనీయాంశంగా కథనాలు...

ఎన్నికల సాక్షిగా ప్రజాస్వామ్యం ఏ విధంగా కూని అయ్యిందో ప్రజా పక్షం ప్రచురించిన కథనాలు కళ్లకు కట్టినట్లుగా చూపించాయి. వార్డుల్లో పెట్టిన డబ్బులు, ఓటర్లకు పంచిన తాయిలాలు, ఎన్నికల సమ యంలో జరిగిన లావాదేవీలను స్పష్టంగా ప్రస్తావిస్తూ వచ్చిన కథనాలు ప్రజల్లో పెద్ద ఎత్తున చర్చకు దారి తీశాయి. రోజుకో కోణంలో వెగులోకి తెచ్చిన ఈ కథనాలు ఎన్నికల వ్యవస్థలో డబ్బు ప్రభావం ఎంత తీవ్రంగా పెరిగిందో స్పష్టం చేశాయి. అంతేకాకుండా ఇంత పెద్ద ఎత్తున జరిగిన డబ్బుల పంపిణీపై కూడా ప్రజల్లో అంతర్మథనం మొదలైనట్లు తెలి సింది. ఈ నేపథ్యంలో ప్రజాస్వాయ్య విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఓటర్‌పై ఉందన్న చర్చ కూడా ముందుకు వచ్చింది. ఎన్ని కలు ప్రజల ఆశయాలను ప్రతిబింబిచాలి కానీ డబ్బు ప్రభావానికి లోన వ్వకూడదన్న అభిప్రాయం పలువురిలో వ్యక్తమవుతోంది. ప్రజా స్వామ్యం బలంగా ఉండాలంటే ఓటు హక్కు పవిత్రంగా ఉండాలనేది బలంగా వినిపిస్తుంది. ఇటువంటి పరిణామాలు వెలుగులోకి రావడం సమాజంలో అవగాహన పెంచే ప్రక్రియగా మారడం కూడా గమనించా ల్సిన విషయం అనే చెప్పాలి.

వైద్య రంగంలో న్యూరో విభాగం కీలకం

న్యూరో కాన్ఫరెన్స్‌ను ప్రారంభించిన మాజీ మంత్రి పువ్వాడ

ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : వైద్య రంగంలో న్యూరో విభాగం అత్యంత కీలకమని మమత సంస్థల చైర్మన్, మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తెలిపారు. శనివారం తెలంగాణ న్యూరో పదవ వార్షికో త్సవ కాన్ఫరెన్స్‌ను మమత మెడికల్ కళాశాల ఆడిటోరియంలో పువ్వాడ అజయ్‌కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అజయ్‌కుమార్ మాట్లాడుతూ... న్యూరో విభాగం అనేది చాలా ముఖ్య మైన అవయవాలకు సంబంధించిన విభాగమని మనిషి మెదడుకు, ఇతర అవయవాలకు సంబంధించిందని చాలా అరుదైన శస్త్ర చికిత్సలు జరిగాయని, కాలానికి అనుగుణంగా ఎన్నో రకాల వైద్య చికిత్సలు, సరి కొత్త టెక్నాలజీతో ముందుకెళ్తున్నామన్నారు. తెలంగాణ న్యూరో సైన్సెస్ వార్షికోత్సవ కాన్ఫరెన్స్ మమత మెడికల్ కళాశాలలో జరగడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. సూపర్ స్పెషాలిటీ సమావేశంలో 400 లకు పైగా వైద్యులు హాజరు కావడం శుభపరిణామమన్నారు. మమత కళా శాల నందు ఎన్నో సంబంధిత విభాగాల కాన్ఫరెన్స్‌లు జరిగాయన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన నిర్వహకులను అభినందించారు. ముఖ్య అతిథిగా హాజరైన పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ చంద్రమౌళి ని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మమత సంస్థల డైరెక్టర్ పువ్వాడ నరేన్ రాజ్, ప్రిన్సిపాల్ అనురాధ, వైద్యులు జగదీష్, రాజిరెడ్డి, అసాధారణ్ తదితరులు పాల్గొ న్నారు.

బూర్గంపాడులో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



ప్రజాపక్షం/బూర్గంపాడు: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మో రంపల్లి బంజర మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులతో ఉత్సా హంగా కార్యక్రమం నిర్వహించారు. మహిళా ఉపాధ్యాయులకు ఆటలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రధా నోపాధ్యాయురాలు శిరోమణి అధ్యక్షతన జరిగిన సభలో మండల విద్యాధికారి యదు సింహారాజు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పద్మ, రవిలా దేవి, ఉషారాణి, పదవీ విరమణ పొందుతున్న ఉపాధ్యాయురాలు విరజ, సర్పంచ్ సుభ్ర లను సన్మానించారు. ఈసందర్భంగా వక్తలు మహిళా సాధికారత ప్రాధాన్యతను వివరిం చారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు, మహిళా ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

(మొదటిపేజీ తరువాయి)

ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో జిల్లాలో ప్రతీ రోజు రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉచిత వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ శిబిరాలు ఈనెల 31వ తేది వరకు కొనసాగుతాయని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వైద్యు లు శిబిరానికి వచ్చిన ప్రతీ రోగిని క్షుణ్ణంగా పరిశీలించి సరైన వైద్యం అందించి మందులు ఇవ్వా లన్నారు. ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు గ్రామాల్లో ఉచిత వైద్యశిబిరాలపై ప్రజలకు అవ గాహన కల్పించి హాజరయ్యేలా చూడాలన్నారు. ప్రధానంగా రక్త పరీక్షలు, గుండె పరీక్షలు చేయించుకుని తమ ఆరోగ్య పరిస్థితిని తెలుకుని మెరుగుపరుచుకోవాలన్నారు. అవసరమైన రోగులను కొత్తగూడెం జిల్లా ఆస్పత్రికి పంపించాలని, అక్కడ స్కానింగ్, ఎక్స్‌రే వంటి సదుపా యాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి తుకారం రాథోడ్, తహశిల్దార్ ప్రసాద్, మెడికల్ ఆఫీసర్ రమేష్, ఎంపిడిఓ భారతి, సంబంధిత శాఖల అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయునికి దేహశుద్ధి

(మొదటిపేజీ తరువాయి)

సమాచారం అందుకున్న వన్‌టన్ పోలీసులు పాఠశాలకు చేరుకుని ఉపాధ్యాయున్ని అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. ఉపాధ్యాయుని తీరును నిరసిస్తూ వామపక్ష విద్యార్థి సంఘాలు ఆందోళనలు నిర్వహించాయి. వెంటనే కీచక ఉపాధ్యాయున్ని సస్పెండ్ చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. విద్యా బుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయుడే నీచానికి పాల్పడటం దుర్మర్గమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇటికాల రామకృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి. ప్రవీణ్, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు మస్తాన్, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు చింతల రమేష్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బుర్రా మనోజ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

45వ డివిజన్‌లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక

ప్రజాపక్షం/పాల్వంచ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా ప్రవేశపెట్టిన ప్రజాపాలన, ప్రగతి ప్రణా ళికను కొత్తగూడెం కార్పోరేషన్ పాల్వంచలోని 45వ, డివిజన్‌లో కార్పోరేటర్ దొంతరబోయిన నరేష్ నేతృత్వంలో శనివారం నిర్వహించారు. ఈ సంధర్భంగా డివిజన్‌లోని పలు కాలనీలలో వీధి లైట్ల సమస్యను పరిష్కరించారు. రాజన్న కిరాణ షాపు నుండి సుమారు అర కిలో మీటర్ వరకుగల డ్రైన్‌లను శుభ్రం చేయించారు. ఉమ్మడి జిల్లా లోని మంత్రులు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ఎంఎల్‌సి కూనంనేని సాంబశివరావుల సహకారంతో డివిజన్‌ను అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్ర మంలో డివిజన్ నాయకులు, మహిళా సమాఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు,

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికను విజయవంతం చేయండి

-విప్పలమడకలో ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

ప్రజాపక్షం/వైరా: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిం దని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ అన్నారు. శనివారం వైరా మండలం విప్పలమ డక గ్రామంలో గ్రామ సర్పంచ్ మేడా హెమీని చక్రపాణి ఆధ్వర్యంలో జరిగిన సమీక్ష సమావే శంలో ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మాట్లాడుతూ 99 రోజులపాటు జరిగే ఈ ప్రజాపాలన ప్రగతి కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని, ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించాలని, పారిశుద్ధ్యం పర్యవేక్షణ చేయాలని, పెండింగ్ సమస్యలను పూర్తి చేయాలని, ప్రతి సమస్య పరి ష్కారం కోసమే ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, అధికారులు ఎక్కడ నిర్లక్ష్యం చేయవద్దని, 99 రోజులపాటు అభివృద్ధి ధ్యేయంగా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేయాలని అధికారులకు సర్పంచ్‌లకు సూచించారు. గ్రామాల్లో ఎక్కడ ఎలాంటి త్రాగునీటి సమస్య రాకూడదు, పారిశుద్ధ్యం కనిపించకూడదు, విద్యుత్ సమస్య లేకుండా చూడాలి, ప్రతి సమస్యకు ఒక పరిష్కారం చూపడమే ప్రజాపాలన ప్రగతి కార్యక్రమం అని ఆయన అన్నారు. తొలుత విప్పలమడక గ్రామంలో అభివృద్ధి పనులతో నిర్మించిన సిసి రోడ్ల నిర్మాణాలను సర్పంచ్ మేడా హేమియా చక్రపాణితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున ఎమ్మెల్యేకు గ్రామ ప్రజలు స్వాగతం పలికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, ఎంపిడివో సక్రియ, తహశీల్దార్ సురేష్‌బాబు, ఎంపివో రాజేశ్వరి, మండల వ్యవసాయ అధికారి మంజుఖాన్, మోటార్ వెహికిల్ ఇన్స్‌పెక్టర్ వరప్రసాద్, వైరా మున్సిపల్ చైర్మన్ కాపా చంద్రకళ, వైస్ చైర్మన్ కట్ల సంతోష్, మండల కాంగ్రేస్ అధ్యక్షుడు వెంకటనర్సిరెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంగారావు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు శీలం చంద్రశేఖర్‌రెడ్డి, జవ్వాజి అశ్విని, మేడూరి రామారావు, శెట్టిపల్లి శ్రీనివాసరావు, కృష్ణారావు, పరశురాం, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికను పటిష్టంగా అమలు చేయాలి

పారిశుద్ధ్యం పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

ప్రజాపక్షం/వైరాః పట్టణంలో పరిశుభ్రతను మెరుగుపరించి ప్రజలకు శుభ్రమైన వాతావరణాన్ని అందించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని, 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా అభివృద్ధి పనులను వేగవంతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శనివారం వైరా మున్సిపాలిటీలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి విస్తృతంగా పర్యటించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా వైరా మున్సిపాలిటీ 20, 14 వార్డులో చేపడుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. వైరా మున్సిపాల్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ, వైస్ చైర్మన్ కట్ల సంతోష్ కౌన్సిలర్లు వుంద్రు వరలక్ష్మి , శ్యామ్ బాబు, ధీరావత్ వెంకటేశ్వర్లు, మోర్ శ్రీకాంత్, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇళ్ళు, అంగన్‌వాడీ కేంద్రాలు, వార్డుల్లో పేరుకుపోయిన చెత్త, పిచ్చి మొక్కలు, రోడ్డు ప్రక్కన డ్రైనేజీ మురుగు తొలగించే పనులను కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. 20 వార్డులో అంగన్‌వాడీ కేంద్రంలోని సమస్యలను కౌన్సిలర్ వుంద్రు వరలక్ష్మి వివరించగా కలెక్టర్ అనుదీప్ అంగన్‌వాడీ కేంద్రానికి బోరు నేర్పించి మరమ్మత్తులు చేపించాలని ఆదేశించారు. ఖాళీ ప్లేస్‌లో పార్కులు తయారు చేసేందుకు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. 14వ వార్డులో శిథిలావస్థలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రానికి నూతన భవన నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం వైరాలో 100 పడకల హెల్త్ కమ్యూనిటీ సెంటర్ పనులను క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తనిఖీ చేశారు. నిర్మాణ పనుల పురోగతిని పరిశీలిస్తూ, పనులు నాణ్యత ప్రమాణాలతో, జూన్2 లోపు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు సులభంగా, సమర్థవంతంగా వైద్యసేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. నూతన హెల్త్ కమ్యూనిటీ సెంటర్ అందుబాటులోకి వస్తే, పరిసర గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందుతాయని అన్నారు. నిర్మాణ పనుల్లో ఎలాంటి లోపాలు లేకుండా నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అవసరమైన మౌళిక సదుపాయాలు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి వేల్పుల విజేత, తహశీల్దార్‌లు సురేష్, అరుణ, ఎంపిడివోలు, సక్రునాయక్, వైరా మున్సిపాల్ కమీషనర్ గురులింగం, ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్‌కిడ్జ్‌లో మహిళా దినోత్సవం

ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : స్మార్ట్‌కిడ్జ్ పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య మహిళా ఉపాధ్యాయులతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం విద్యార్థులకు రోల్ ఆఫ్ ఉమెన్ అనే అంశంపై ఉపన్యాస పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా సుకన్య మాట్లాడుతూ ఆకాశంలో సగ భాగంగా ఉన్న మహిళలు రాజకీయ, సామాజిక, ఆర్థికశక్తిగా ఎదగాలన్నారు. వచ్చిన ప్రతి అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకుని ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రెజొనెన్స్‌లో మహిళా దినోత్సవం

ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : ఖమ్మం నగరంలోని శ్రీ నగర్ కాలనీలో గల స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్లు కొండా శ్రీధర్‌రావు, కొండా కృష్ణవేణి లు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా రాణించాలన్నారు. మహిళలు అభివృద్ధి చెందితే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. సృష్టికి మూలం స్త్రీ అని స్త్రీని గౌరవించడం అందరి బాధ్యత అని తెలిపారు. సావిత్రిబాయి పూలే, మథర్ థెరిస్సా, మలాల, కల్పనాచావ్లా వంటి ఎందరో మహిళలు ప్రపంచానికే ఆదర్శంగా నిలిచారన్నారు. బాలికలు ఆత్మవిశ్వాసం, పోటీ తత్వం కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

ప్రజాపక్షం/ రఘునాథపాలెం : కళ్యాణలక్ష్మి పథకం ద్వారా లబ్దిదారులకు మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. శనివారం మండల పరిధిలోని కోయచలక గ్రామంలో కళ్యాణలక్ష్మి పథకం ద్వారా చెరుకూరి నాగమణి, కలకోట శారద కు మంజూరైన చెక్కులను కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో మండలంలో అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ది చేకూరుస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బలుసుపాటి శేషయ్య, ఉప సర్పంచ్ మాధంశెట్టి హన్మంతరావు, కాంగ్రెస్ మండల కన్వీనర్ వాంకుడోత్ దీపక్ నాయక్, చెరుకూరి పూర్ణ చందర్‌రావు, చెరుకూరి ముత్తయ్య, చెరుకూరి కృష్ణారావు, సీతారాములు, మేళ్లచెరువు లక్ష్మి నారాయణ, తోట పెంటయ్య పాల్గొన్నారు.

మహిళలు విద్యావంతులైతే సమాజం బాగుంటుంది..

-మేయర్ పునుకొల్లు నీరజ

ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : మహిళలు విద్యావంతులైతే ఆ కుటుంబంతో పాటు సమాజం అభివృద్ధి చెందుతుందని ఖమ్మం కార్పోరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ తెలిపారు. పిఆర్‌టియు జిల్లా కార్యాలయంలో శనివారం పిఆర్‌పిఏ ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించి దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలన్నారు. సమాజంలో మంచి విలువలు కలిగిన వ్యక్తులు తయారు కావడానికి ఉపాధ్యాయులు పోషించిన పాత్ర మరువలేనిదన్నారు. అనంతరం మహిళా విశ్రాంత ఉద్యోగులకు ఆటల పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందించి మహిళలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌పిఏ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం. మధు, కె. వెంకటనర్సయ్య,జిల్లా కన్వీనర్ యలమద్ది వెంకటేశ్వర్లు, పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు శేఖర్‌రావు, కొండలరావు, సుమతి, జయమ్మ, కస్తూరి, కనకదుర్గ, సంపూర్ణ, విజయశ్రీ, సీతారామయ్య, లక్ష్మణ్‌రావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మెకానిక్ కుటుంబానికి ఆర్థికసాయం

ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : ఖమ్మం కార్పోరేషన్ టూ వీలర్ మెకానిక్ యూనియన్ ఆధ్వర్యంలో మెకానిక్ కుటుంబానికి రూ. 1.40 లక్షల ఆర్థిక సహాయాన్ని శనివారం అందజేశారు. ఖమ్మం నగరంలోని ప్రకాష్‌నగర్‌కు చెందిన మారెళ్ల రాజు గతేడాది నవంబర్‌లో అనారోగ్యంతో మృతిచెందాడు. రాజుకు ఒక ఏడాది పాప కూడా ఉంది. రాజు కుటుంబ పరిస్థితి తెలుసుకుని యూనియన్ ఆధ్వర్యంలో మెకానిక్ సోదరుల సహకారంతో రూ. 1.40 లక్షలను సేకరించి ఎల్ఐసిలో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. బాండ్‌ను త్రీటౌన్ సిఐ మోహన్‌బాబు చేతుల మీదుగా మృతుని భార్య శ్రావణికి అందజేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మెకానిక్ సోదరులు ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. యూనియన్ అధ్యక్షులు వంగాల కొండలరావు మాట్లాడుతూ యూనియన్‌లో సభ్యత్వం కలిగిన ప్రతి మెకానిక్‌కు అండగా ఉంటామని తెలిపారు. రాజుకు యూనియన్‌లో సభ్యత్వం ఉన్నందున ఆర్థిక సాయం అందించడం జరిగిందన్నారు. మెకానిక్‌ల సమస్యల పరిష్కారం కోసం యూనియన్ నిరంతరం కృషి చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ యూనియన్‌లో సభ్యత్వం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు, లాలయ్య, చాంద్, సత్యం, అబ్బాస్, నాగరాజు, వెంకటేష్, నరేష్, కరుణాకర్, వీరేష్, శ్రీకాంత్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త కిలారు రామకోటేశ్వరరావు మృతి

- కంచి మఠానికి యావదాస్తి రూ.14కోట్లు దానం

ప్రజాపక్షం/ బోనకల్ ః మండల పరిధిలోని లక్ష్మీ పురం గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు, ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త కిలారు కోటేశ్వరరావు(86) శుక్రవారం రాత్రి మృతి చెందారు. మృతునికి భార్య సైదమ్మ ఉన్నారు. కిలారు రామకోటేశ్వరరావు చిన్న నాటి నుంచే దేశభక్తి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనే వారు. పియుసి చదువు పూర్తి చేసిన అనంతరం ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఉద్యోగం వచ్చింది. బోనకల్ మండల పరిధిలోని లక్ష్మీ పురం, గోవిందాపురం(ఎల్), తల్లాడ, కొండకొడిమ, కొత్త వెంకటగిరి తదితర పాఠశాలల్లో ఉపాధ్యాయుడిగా పనిచేశారు. ఉద్యోగ విరమణ అనంతరం లక్ష్మీ పురం గ్రామంలో నివాసం ఉంటున్నారు. లక్ష్మీ పురం గ్రామంలో తన సొంత ఖర్చులతో పాఠశాలకు స్థలం ఇచ్చారు. కమ్యూనిటీ హాల్, గ్రంథాలయ నిర్మాణాలకు కూడా తన సొంత స్థలం ఇచ్చారు. గ్రామంలో కోదండరామాలయం కట్టించారు. పురాతన శివాలయం పునర్నిర్మాణం చేశారు. అక్కడ శ్రీ హనుమంతుని వేద గాయిత్రీ ఆలయాలను నిర్మించి గ్రామానికి అప్పగించారు. విద్యకు, ఆధ్యాత్మికతకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చారు. గ్రామంలో పేదలకు ఎవరికైనా సహాయం చేయాల్సి వస్తే ముందుండే వారు. తనకు గ్రామంలో 14 ఎకరాల వ్యవసాయ భూమి రెండు నివాస గృహాలు, ఒక ఫంక్షన్ హాల్ ఉన్నాయి. తన తదనంతరం తన యావదాస్తిని కంచి మఠానికి దానం చేయాలని తన వీలునామాలు రాశారు. అందుకు భార్య సైదమ్మ కూడా అంగీకారం తెలిపింది. ఆయన కోరిక వీలునామా ప్రకారం ఆయన యావదాస్తిని కంచి మఠానికి దానం చేశారు. కిలారు రామకోటేశ్వరరావు మృతి పట్ల పలువురు దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈకార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కిలారు సురేష్, కిలారు వెంకటేశ్వరరావు, గ్రామ శాఖ కార్యదర్శి గుడ్దూరి వెంకటనర్సయ్య, పత్తి రాధాకృష్ణ, బిఆర్ఎస్ నాయకులు బెజవాడ మల్లికార్జున్‌రావు, కాంగ్రెస్ నాయకులు పెంట్యాల పుల్లయ్య, గ్రామస్తులు, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

మిస్ట్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

ప్రజాపక్షం/సత్తుపల్లిః మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో గల మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో మిస్టు ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినుల కోసం "విద్యా మరియు ఆరోగ్యం" అంశంపై సత్తుపల్లి పట్టణానికి చెందిన గుండె వైద్య నిపుణులు డాక్టర్ బి. స్నిగ్ధ సెమినార్ నిర్వహించారు. డాక్టర్ స్నిగ్ధ మాట్లాడుతూ సమాజ అభివృద్ధికి ఆరోగ్యవంతమైన, విద్యావంతమైన మహిళలు కీలకమని తెలిపారు. యోగా సాధనతో శారీరక మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం మిస్ట్ వుమెన్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ బి. స్నిగ్ధను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా. చలసాని హరి కృష్ణ, సెక్రటరీ చలసాని సాంబశివరావు, వైస్ ప్రిన్సిపల్ డా. జి. ఉదయ్ కిరణ్ భార్గవ్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డా. ఎం.వి. రామచంద్ర రావు, కమిటీ చైర్మన్ టి. పద్మజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన ప్రణాళిక పనులను పరిశీలించిన ఎంపిడిఓ

ప్రజాపక్షం/ బోనకల్ ః రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజులు ప్రణాళికలో భాగంగా చేపడుతున్న అభివృద్ధి పనులను చొప్పకట్లపాలెం గ్రామపంచాయతీలో బోనకల్ ఎంపిడిఓ రమాదేవి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను ఆమె ప్రత్యక్షంగా పరిశీలించి పనుల నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. గ్రామాభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాటేపల్లి అశ్వినిశేఖర్, ఉపసర్పంచ్ పల్లా కొండలరావు, స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సమాజంలో మహిళల పాత్ర వెలకట్టలేనిది

నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం

ప్రజాపక్షం/వైరా: ప్రతి సంవత్సరం మార్చి8న మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటాం. సమాజంలో మహిళల పాత్ర వెలకట్టలేనిది. వారు లేనిది జీవితానికి ఒక అర్థం లేదనే చెప్పవచ్చును. ఒక కుటుంబం సక్రమంగా అన్ని మర్గాల్లో ముందుకెళ్లి ఉన్నతస్థాయిలో ఉండాలి అంటే దానికి తొలిమెట్టు మహిళల చేయూత వారి అండదండలు అలాంటి మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలను పూజిద్దాం వారిని గౌరవిద్దాం. ఈ సందర్భంగా మహిళా దినోత్సవం పురస్కరించుకొని పలువురు అభిప్రాయాలను తెలుసుకుందాం.

సంగెపు లక్ష్మీ సాహితి, శిక్షణ డిఎస్‌పి.

నేటి సమాజంలో ఇప్పటికీ మహిళల పట్ల అసమానతలు అణచివేత కొనసాగుతూనే ఉంది. మహిళలు అన్ని రంగాల్లోకి ముందుకు రావాలంటే విద్య ఉద్యోగం వ్యాపారం రాజకీయాల్లో సరైన భాగస్వామ్యం అనేది తప్పనిసరి. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఇచ్చిన స్ఫూర్తి మనల్ని ముందుకు తీసుకెళుతుంది. తొలి ప్రయత్నంలోనే గ్రూప్ వన్‌లో డీఎస్పీ సాధించడం పట్ల నాలో మరింత పట్టుదల పెరిగింది. ఐఏఎస్ నా ధ్యేయం అని హైదరాబాద్ అప్పాలో డిఎస్పీ ట్రైనింగ్‌లో ఉన్న వైరాకి చెందిన సంగెపు లక్ష్మీ సాహితి తెలిపారు.

వుండ్రు వరలక్ష్మి : 20వ వార్డు కౌన్సిలర్ వైరా

సమాజంలో ఒక మహిళను బలపరిస్తే ఆమె ఒక కుటుంబాన్ని బలపరుస్తుంది. ఒక కుటుంబం బలంగా ఉంటే సమాజం అభివృద్ధి చెందుతుంది అనే నినాదంతో మనందరం ముందుకు వెళ్లినప్పుడే ఈ సమాజంతో ఆనందంగా ముందుకు వెళుతుంది అని వైరా మున్సిపాలిటీ 20వ వార్డు కౌన్సిలర్ వుండ్రు వరలక్ష్మి తెలిపారు.

వేముల శ్రావణి, నాల్గో వార్డు కౌన్సిలర్ వైరా

నేటి సమాజంలో ఇప్పటికీ మహిళల పట్ల అసమానతలు అణచివేత కొనసాగుతూనే ఉంది. మహిలు అన్ని రంగాల్లోకి ముందుకు రావాలంటే విద్య ఉద్యోగం వ్యాపారం రాజకీయాల్లో సరైన భాగస్వామ్యం అనేది తప్పనిసరి. మహిళలు అన్ని రంగాల్లో పోటీ పడుతూ పురుషులకు ధీటుగా నిలుచున్నారు అని వేముల శ్రాణి తెలిపారు.

మాడపాటి సునీత : ఉపాధ్యాయురాలు

అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8న జరుపుకుంటారు. మొదట ఈ దినోత్సవాన్ని మహిళా శ్రామిక దినోత్సవంగా జరుపుకునే వారు నేటి సమాజంలో ఇప్పటికీ మహిళల పట్ల అసమానతలు అణచివేత కొనసాగుతూనే ఉంది. మహిళలు అన్ని రంగాల్లోకి ముందుకు రావాలంటే విద్య ఉద్యోగం వ్యాపారం రాజకీయాల్లో సరైన భాగస్వామ్యం అనేది తప్పనిసరి. సమాజంలో ఒక మహిళను బలపరిస్తే ఆమె ఒక కుటుంబాన్ని బలపరుస్తుంది. ఒక కుటుంబం బలంగా ఉంటే సమాజం అభివృద్ధి చెందుతుంది అనే నినాదంతో మనందరం ముందుకు వెళ్లినప్పుడే ఈ సమాజంలో ఆనందంగా మనందరం ముందుకు వెళ్లినప్పుడే ఈ సమాజంతో ఆనందంగా ముందుకు వెళుతుంది అని ప్రభుత్వ ఉపాధ్యాయురాలు మాడపాటి సునీత తెలిపారు.

గోపిశెట్టి సుస్మిత, ఎంపిడివో

మహిళలు ఇప్పుడు సివిల్ సర్వీసెస్‌లో మూడో వంతు ఉన్నారు. ఐఏఎస్ ఐపిఎస్ ఐఎఫ్ఎస్సి టిఆర్ఎస్ లాంటి కీలకమైన ఉద్యోగాల్లో మహిళలు పెద్ద ఎత్తున ఉన్నారని, సివిల్ సర్వీసెస్ కాంపిటేషన్ సంఖ్య ఇంకా బాగా పెరగాలి, తద్వారా నిర్ణయాత్మక విధానాల్లో మహిళల పాత్ర బలోపేతం అవుతుంది. ప్రపంచంలో ప్రతి రంగంలో మహిళలు దూసుకుపోతున్నారని చెప్పవచ్చును. నాసా లాంటి ప్రయోగాల్లో కూడా మహిళలు చేస్తున్న కృషి ఎంతో గొప్పదని, పని జీవిత సమతుల్యత మహిళలు వృత్తిపరమైన బాధ్యతలను కుటుంబ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించగలరని, వారిని కేవలం ఒకే కోణంలో చూడకూడదని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీ దేవిపల్లి ఎంపిడివో గోపిశెట్టి సుస్మిత పేర్కొన్నారు.

అన్ని రంగాల్లో పోటీకి సై అంటున్న మహిళలు :నూకల అన్నపూర్ణ

ప్రస్తుతం ప్రపంచంలో మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో పోటీపడుతున్నారని నూకల అన్నపూర్ణ అన్నారు. మగవాళ్లతో సమానంగా ఆడవాళ్లు కూడా ఆర్థికంగా ఎంతో ముందంజలో ఉంటున్నారు. ఇంటి పనులు చూసుకుంటూ బయట ఉద్యోగం చేసుకుంటూ మహిళలు ఎంతో రాణిస్తున్నారు. గతంలో మన అమ్మమ్మల కాలంలో స్త్రీలు బయటకి వచ్చేవాళ్లు కాదు, కాని ఇప్పుడు అలా కాదు ఆకాశం నుంచి సముద్ర గర్భాల వరకు స్త్రీ ఎన్నో విజయాలను సాధిస్తున్నారు. మహిళల జోలికి వెళ్లకుండా ఎలాంటి అత్యాచారాలు చేయకుండా కఠినంగా శిక్షించాలి.

స్త్రీ లేనిదే జననం లేదు...స్త్రీ లేనిదే గమనం లేదు : రాయల అన్నపూర్ణ

మహిళ అంటే ఒక శక్తి మహిళ తలుచుకుంటే ఎంతటి కష్టాన్నైనా భరిస్తుంది. ఒక అమ్మా అక్కగా చెల్లిగా అత్తగా కుటుంబాన్ని సరిదిద్దుతుంది. మహిళ తలుచుకుంటే ఎంతటి కష్టాన్నైనా అవలీలగా పరిష్కరిస్తుంది అని రాయల అన్నపూర్ణ అన్నారు. మహిళలను వేధింపులకు గురికాకుండా పూర్తిస్థాయిలో అరికట్టాలి.

మహిళ పాత్ర చాలా గొప్పది : రంగా వాసవి

జీవితంలో స్త్రీలు చాలా పాత్రలు పోషిస్తున్నారు. తల్లి మొదలు, చెల్లి, భార్య, గురువు ఇలా ఎన్నో బాధ్యతలను ఆమె అలవోకగా చేయగలరు. ఆమెలోని గొప్పదనం ఏంటంటే ఓ వైపు ఇంటిని చక్కబెడుతూనే మరోవైపు సంఘంలోను ఎన్నో రోల్స్ పోషిస్తుంది. మగవారికి సమానంగా టీచర్, ఇంజనీర్, పైలెట్ వంటి బాధ్యతలను కూడా ఆమె స్వీకరించి వంద శాతం వాటికి న్యాయం చేస్తుంది. ముందుకాలంతో పోల్చితే రోజురోజుకి మహిళలు ముందుకు సాగుతున్నారు. దేశ ఆర్థికాభివృద్ధిలో వారి పాత్ర కీలకం అని రంగా వాసవి తెలిపారు.

ఆరోగ్యలక్ష్మి పథకంపై అవగాహన

ప్రజాపక్షం/ మధిర : మధిర మండలం మధిర వన్ సెక్టార్ పరిధిలోని ఆర్సిఎం చర్చి రోడ్డులోని అంగన్వాడీ సెంటర్‌లో 21వ వార్డు కౌన్సిలర్ రంగా రూప శ్రీనివాస్ సమక్షంలో ఆరోగ్యలక్ష్మి పథకంపై శనివారం అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలకు, ప్రీస్కూల్ పిల్లలకు తల్లులకు ఐసిడిఎస్ సేవలపై వివరించారు. గర్భిణీలు, బాలింతలు తప్పకుండా అంగన్వాడీ కేంద్రానికి వచ్చి ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారాన్ని తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా 3సంవత్సరాలు నిండిన పిల్లలను తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రానికి పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 21వ వార్డు అధ్యక్షులు కోట నాగరాజు, నేరెళ్ల శ్రీనివాసరావు, అంగన్వాడీ టీచర్లు మాడుగుల ప్రశాంతి, ఆదిరాజు విజయలక్ష్మి, ఆశావర్కర్లు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకులపై కేసు కొట్టివేత

ప్రజాపక్షం/ తల్లాడ : 2018 సంవత్సరంలో నిత్యావసర ధరల పెంపును నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన కాంగ్రెస్ నాయకులపై పెట్టిన కేసును ఖమ్మం కోర్టు కొట్టివేసింది. 2018 మార్చి నెలలో నిత్యావసర సరుకులు, పెట్రోలు ధరలు పెంపును నిరసిస్తూ మండల కాంగ్రెస్ నాయకులు, తల్లాడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కాపా సుధాకర్, వైరా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దీవెల కృష్ణయ్య, ఎస్టీసెల్ మండల అధ్యక్షులు ధర్మశాత్ దశరథ నాయక్, వేమిశెట్టి వెంకటేశ్వరరావు దగ్ధంచేశారు. అప్పటి ఎస్సై మేడ ప్రసాద్ కేసు నమోదు చేశారు. కోర్టు హియరింగ్‌లోభాగంగా ఖమ్మం కోర్టులో సాక్షాదారులు నిరూపణ కాకపోవడంతో శుక్రవారం కేసును కొట్టివేశారు.

పరిశ సీతారత్నం ట్రస్ట్ ఆధ్వర్యంలో పరీక్షా సామగ్రి అందజేత

ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ : ఏదులాపురంమున్సిపాలిటీపరిధిలోని పెద్ద వెంకటగిరి ఉన్నతపాఠశాలలోని పదవతరగతి విద్యార్థులకు పరిశ సీతారత్నం ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం పరీక్షా సామాగ్రిన అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దొడ్డా స్రవంతి మాట్లాడుతూ...పాఠశాల నుండి పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న ముప్పైమంది విద్యార్థినీ, విద్యార్థులకు ట్రస్ట్ తరుపున పరీక్షా సామాగ్రిని అందించడం అభినందనీయమని తెలిపారు. విద్యార్థులు అడిగిన వెంటనే అవసరమైన సామాగ్రిని సమకూర్చడం ద్వారా ట్రస్ట్ సేవాభావాన్ని చాటుకుందని అన్నారు. గతంలో కూడా పాఠశాల గ్రంథాలయానికి కుర్చీలు సమకూర్చిన సీతారత్నం ఛారిటబుల్ ట్రస్ట్ సేవలు ప్రశంసనీయమని ఆమె పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు విద్యార్థులకు పోత్రాహాన్ని కలిగిస్తాయని కొనియాడరు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రసాద్, వరక్ష్మి, రమేష్, కృష్ణకుమారి, లక్ష్మణ్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనికేషన్ స్కిల్స్‌పై అవగాహన

ప్రజాపక్షం/ మధిర : మధిర పట్టణంలోని ప్రభుత్వ డిగీ కళాశాల నందు టాస్క్ సంస్థ ఆధ్వర్యంలో కమ్యూనికేషన్ స్కిల్స్‌పై శనివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సాఫ్ట్ స్కిల్స్ కో ఆర్డినేటర్ మార్కలూయిస్‌హెర్న్ విద్యార్థులు సంభాషణ నైపుణాన్ని ఎలా పెంపొందించుకోవాలి, కమ్యూనికేషన్ స్కిల్స్ ఉత్తమ జీవితానికి, భవిష్యత్‌లో ఉద్యోగ అవకాశాలను ఎలా ప్రభావితం చేస్తాయి అనే విషయాన్ని పూర్తిగా అవగాహన కల్పించారు. అంతేకాకుండా విద్యార్థులకు ప్రణాళికబద్ధంగా వివిధ కోర్సుల ద్వారా నైపుణ్యాల్ని పెంపొందిస్తామని, అందులో తప్పనిసరిగా విద్యార్థులు పాల్గొనాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎం.రవీంద్రారెడ్డి మాట్లాడుతూ కళాశాలలో విద్యతో పాటు ఇతర నైపుణ్యాలను కమ్యూనికేషన్ స్కిల్స్‌ను పెంచడానికి పలు రకాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, వీటిని భవిష్యత్‌లో విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలకు ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ జి.అరుణ, కెరీర్ గైడెన్స్ సెల్ కో ఆర్డినేటర్ ఎస్.ఇందిర, ఎన్ఎస్ఎస్ ప్రొగ్రాం ఆఫీసర్ పి.సుజాత, అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

దళారీ వ్యవస్థతో నష్టపోతున్న రైతులు

-మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి
-సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు

ప్రజాపక్షం/ ఖమ్మం : వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేయడంలో ప్రభుత్వం ముందుకు రాకపోవడంతో దళారీ వ్యవస్థతో రైతులు భారీగా నష్టపోతున్నారని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు తెలిపారు. ప్రతి ఏడాది వ్యవసాయ ఉత్పత్తుల ధరలను దళారులు నియంత్రించి రైతులను ఆర్థికంగా దెబ్బతీస్తున్నారని ఆయన తెలిపారు. మొక్కజొన్న కొనుగోళ్లకు సంబంధించి ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ఏడాది రైతులకు అంత సానుకూలంగా లేదని పునాస పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని ఆయన తెలిపారు. మార్క్‌ఫెడ్ ద్వారా పెసలను కొనుగోలు చేయకపోవడంతో దళారులు క్వింటాకు మూడు నుంచి నాలుగువేలకు మించి కొనుగోలు చేయలేదని వాస్తవానికి క్వింటాకు రూ. 8,648 మద్దతు ధర ఉందని ఆయన తెలిపారు. ఈ ఏడాది మొక్కజొన్న పంటపై రైతాంగం ఎన్నో ఆశలు పెంచుకుందని మిర్చికి వరుసగా వస్తున్న తెగుళ్ల కారణంగా రైతులు ఎక్కువ భాగం మొక్కజొన్న సాగు చేశారని ఆయన తెలిపారు. ఖమ్మంజిల్లా వ్యాప్తంగా మొక్కజొన్న పంటను విస్తారంగా సాగు చేశారని మొక్కజొన్న రైతులు రెండు రకాలుగా నష్టపోతున్నారని ఆయన తెలిపారు. మొక్కజొన్నకు ప్రభుత్వం రూ.2400 మద్దతు ధర ప్రకటించిందని కానీ అమలు జరగడం లేదన్నారు. ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడంతో దళారులు రైతుల వద్ద నుంచి క్వింటా రూ. 1500 చొప్పున కొనుగోలు చేస్తున్నారని ఆయన తెలిపారు. మార్క్‌ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని సిపిఐ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల ధరలను దళారీ వ్యవస్థే నియంత్రిస్తూ నిర్దేశిస్తుందని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలు అమలు జరగడం లేదన్నారు. మిర్చి, మొక్కజొన్న ధర పెరుగుతుందని నిల్వ చేసిన రైతులు గతేడాది బాగా దెబ్బతిన్నారని ఇప్పుడు ప్రభుత్వం మద్దతు ధర ప్రకారం కొనుగోలు చేస్తే రైతులకు ఊరట లభిస్తుందన్నారు. మరో పక్క విత్తన కంపెనీలు రకరకాల పేర్లతో రైతులతో మొక్కజొన్న సాగు చేయించారన్నారు. అయితే రైతులు మొక్కజొన్న విక్రయించినప్పుడు రైతుల ఖాతాల్లో కాకుండా సంస్థకు చెందిన ఏజెంట్ల ఖాతాల్లో జమ చేస్తున్నారని ఆయన తెలిపారు. ఏజెంట్లు రైతులకు చెల్లించకుండా తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారన్నారు. సంస్థ ప్రతినిధుల ద్వారా సాగు చేసిన పంటను తిరిగి ఆ సంస్థే కొనుగోలు చేయాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. ఏజెంట్ల వ్యవస్థను ప్రోత్సహించకుండా నేరుగా రైతుల ఖాతాల్లో నగదు జమ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని బాబు కోరారు.

రైతుల అభ్యున్నతికి అంకితభావంతో సేవలు

-అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రామడుగు వాణి కృషికి ప్రశంసలు

ప్రజాపక్షం/కూసుమంచి: వ్యవసాయ రంగంలో రైతుల అభివృద్ధి కోసం నిబద్ధతతో పని చేస్తూ, నూతన సాంకేతిక పద్ధతులను పరిచయం చేస్తూ రైతులకు మార్గనిర్దేశం చేస్తున్న వ్యవసాయ శాఖ అధికారి రామడుగు వాణి సేవలు ఆదర్శప్రాయంగా నిలుస్తున్నాయి. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆమె చేస్తున్న సేవలను స్థానిక రైతు లు, అధికారులు ప్రశంసిస్తూ అభినందనలు తెలియజేశారు. ప్రతి సంవత్సరం మార్చి 8న ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే అంతర్జాతీయ మహిళా దినోత్సవం మహిళల సాధికారత, సమానత్వం, సామాజిక, ఆర్థిక రంగాల్లో వారు సాధించిన విజయాలను గుర్తించే విశిష్టమైన రోజు. ఈ నేపథ్యంలో కూసుమంచి మండల వ్యవసాయ శాఖలో విధులు నిర్వహిస్తున్న రామడుగు వాణి రైతుల అభ్యున్నతికి అంకితభావంతో పని చేస్తూ ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు. ప్రాంతీయ రైతులకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పిస్తూ, వ్యవసాయానికి సంబంధించిన సేవలను సత్వరంగా అందిస్తూ ఆమె ముందుంటున్నారు. ఖరీఫ్, రబీ పంటల ఉత్పత్తి పెంచేందుకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై రైతులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తూ పంటల సంరక్షణ, ఎరువుల వినియోగం, వ్యాధి నివారణ వంటి అంశాలపై రైతులకు మార్గదర్శకత్వం అందిస్తున్నారు. అదే విధంగా రైతులతో మాట్లాడుతూ వారి సమస్యలను తెలుసుకొని పరిష్కార మార్గాలను సూచిస్తున్నారు. ముఖ్యంగా మహిళా రైతులకు ప్రత్యేక శిక్షణలు అందిస్తూ వారి సాధికారతకు ప్రాధాన్యం ఇస్తున్నారు. దీంతో మహిళలు కూడా వ్యవసాయ రంగంలో ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా ముందుకు సాగుతున్నారు. రామడుగు వాణి సూచనలతో పలువురు రైతులు వరి, పండ్ల పంటల సాగులో మెరుగైన దిగుబడులు సాధిస్తున్నారని రైతులు తెలిపారు. ఆమె సేవలను స్థానిక వ్యవసాయ సంఘాలు, జిల్లా అధికారులు ప్రశంసిస్తున్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని, సమాజ అభివృద్ధిలో తమ పాత్రను మరింత బలోపేతం చేయాలని రామడుగు వాణి ఆకాంక్షించారు. మహిళల సాధికారతతోనే సమాజం పురోగమిస్తుందని ఆమె పేర్కొంటూమహిళలందరికీమహిళాదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అన్నప్రసన్న

ప్రజాపక్షం/ ఎర్రుపాలెం : మండల పరిధిలోని రాజులదేవరపాడు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల్లో సూపర్వైజర్ సరిత ఆధ్వర్యంలో శనివారం ఎఎల్ఎంఎస్‌సి సమావేశం నిర్వహించారు. అనంతరం చిన్నారులకు అన్నప్రసన్న కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ పాశం అనూష పాల్గొన్నారు. ఈసందర్భంగా సూపర్వైజర్ సరిత మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత, పోషకాహారం ప్రీ స్కూల్‌పై తల్లులకు, చిన్నారులకు వివరించారు. అంగన్వాడీ కేంద్రాల్లో అందిస్తున్న పోషకాహారాలను చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. కేంద్రాల్లో అందిస్తున్న సేవలను ప్రతిఒక్కరూ ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఎ.నాగమణి, జి.విజయలక్ష్మి, కమిటీ సభ్యులు, తల్లులు, గర్భిణీలు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో ఏదైనా సాధించగలమనే నమ్మకం ఉండాలి

ప్రజాపక్షం/మధిర : విద్యార్థులు జీవితంలో ఏదైనా సాధించగలమని నమ్మకం ఉంటే తప్పకుండా విజయం సాధించగలరని దెందుకూరు గ్రామసర్పంచ్ శ్రీనివాసరావు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం రాజకుమారి అన్నారు. శనివారం పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు స్కూల్ టీచర్లు వీడ్కోలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు నెల రోజులు మొబైల్, సోషల్ మీడియా వాడవద్దని, ఇచ్చిన సమయంలో పరీక్షలు పూర్తిగా రాయటం ప్రాక్టీస్ చేసుకోవాలని, పరీక్షా కేంద్రానికి గంట ముందే చేరుకోవాలని అన్నారు. అలాగే ఎంపిసి, బైపిసి గ్రూపులే కాకుండా వృత్తి విద్యా నైపుణ్య కోర్సులు కూడా చదువుకుంటే భవిష్యత్‌లో రాణించే అవకాశం ఉంటుందని సూచించారు. రాబోయే కాలంలో ఎఐ టెక్నాలజీతో విద్యార్థులకు బోధించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ఎంత ఎత్తుకు ఎదిగిన ఒదిగి ఉండాలని, పదవ తరగతి ఫలితాల్లో మంచి జిపిఎ సాధించాలని, గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధే నా ధ్యేయం : తెల్లం

ప్రజాపక్షం/భద్రాచలం : భద్రాచలం పట్టణాభివృద్ధే నా ధ్యేయం అని ఎంఎల్‌ఏ డా. తెల్లం వెంకట్రావు అన్నారు. శనివారం 10వ వార్డుల్లో గ్రామపంచాయితీ అభివృద్ధి నిధుల నుండి సిసి రోడ్లు, డ్రైన్లకు సర్పంచ్ పూనెం కృష్ణ దొరతో కలిసి శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి వచ్చిన తర్వాత మౌళిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తోందన్నారు. డ్రైన్లు, రోడ్లు, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించామని తెలపారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని తాగునీటి సమస్య తలెత్తకుండా మిషన్ భగీరథ ద్వారా ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ప్రతీ వార్డులో నెలకొన్న సమస్యలపై దృష్టి పెట్టి వాటి పరిష్కారం కోసం ముందుకు సాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రత్నం కవిత, వార్డు మెంబర్లు చెంచు సుబ్బారావు, బొంత రమణ, నర్రా వాణి, పెద్దినేని లక్ష్మి, అబ్బినేని వినీలా రాణి, కావూరి గోపి, సారం సుజాత, కారం దుర్గారావు, తాటి ఉదయ్, ఇలమల అశోక్‌కుమార్ అనసూయ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సరెళ్ల నరేవ, టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, దొడ్డిపట్ల కోటేష్, భోగాల శ్రీనివాసరెడ్డి, రత్న రమాకాంత్, రెడ్డి బత్తుల కృష్ణారెడ్డి, సరేళ్ల వెంకటేష్, పెద్దినేని శ్రీనివాస్ జిందా, నవాబ్ రాము తదితరులు పాల్గొన్నారు.

బైక్ దొంగ అరెస్ట్

- ఆరు బైకులు స్వాధీనం

ప్రజాపక్షం/పాల్వంచ : వివిధ ప్రాంతాలలో ద్విచక్ర వాహనాలను దొంగతనం చేస్తున్న ఓ దొంగను పాల్వంచ గ్రామీణ పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించిన సంఘటన శనివారం జరిగింది. పాల్వంచ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో డిఎస్‌పి సతీష్ కుమార్ మాట్లాడుతూ ...పాల్వంచ గ్రామీణ పోలీస్ స్టేషన్ ఎస్ఐ.సురేష్ తన సిబ్బందితో కలిసి సోములగూడెం రహదారిలో వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో భద్రాచలం రహదారి నుండి పాల్వంచ వైపునకు బైక్‌పై వస్తున్న ఓ యువకుడు పోలీసులను చూసి బైక్‌ను వెనుకకు తిప్పికొని వెళుతూ అనుమానాస్పదంగా అనుమానాస్పదంగా కనిపించాడు. గమనించిన పోలీసులు సిబ్బంది వెంబడించి పట్టుకొన్నారు. అనంతరం తమదైన శైలిలో విచారించారు. దీనితో చర్ల మండలం సుబ్బంపేట గ్రామానికి చెందిన సొంతపురి రాంబాబు జల్సాలకు అలవాటు పడి సులువుగా డబ్బు సంపాదించటానికి బైక్‌ల చోరో చేస్తున్నట్లు తెలిసింది. గత ఆరు నెలలుగా కొత్తగూడెం, పాల్వంచ, భద్రాచలం, మణుగూరు, ఇల్లందు తదితర ప్రాంతాలలో సుమారు 18 ద్విచక్ర వాహనాలను చోరీ చేయగా, అందులో 6 బైక్‌లను స్వాధీనం చేసుకొన్నామని తెలిపారు. నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నామని చెప్పారు. ఈ సమావేశంలో సిఐ సతీష్, గ్రామీణ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ సురేష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత



ప్రజాపక్షం/కారేపల్లి: ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాంరెడ్డి ప్రత్యేక చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా కారేపల్లి మండలం మాదారం గ్రామానికి చెందిన గుంపెనపల్లి విజయలక్ష్మి కి రూ 2.50లక్షల విలువైన ఎల్ఓసీ(లెటర్ ఆఫ్ క్రెడిట్) మంజూరైంది. తీవ్రమైన కీళ్ల నొప్పులతో బాధపడుతున్న విజయలక్ష్మి ఇటీవల ఎంపీ రఘురాంరెడ్డిని కలిసి తన సమస్యను వివరించగా, మానవతా దృక్పథంతో స్పందించిన ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేశారు. దీంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో మెరుగైన వైద్య చికిత్స పొందేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ 2.50లక్షలు మంజూరయ్యాయి. ఆ మంజూరు పత్రాన్ని శనివారం హైదరాబాద్‌లోని తన నివాసంలో బాధితురాలి కుటుంబ సభ్యులకు ఎంపీ రఘురాంరెడ్డి అందజేశారు. ఈసందర్భంగా విజయలక్ష్మి త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని ఆకాంక్షించారు. తమ సమస్యను గుర్తించి వైద్య చికిత్సకు అండగా నిలిచిన ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డికి బాధితురాలి కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

యువకుల మృతదేహాలను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర

ప్రజాపక్షం/సత్తుపల్లి: సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీ వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సిద్ధారం గ్రామానికి చెందిన గంధం మనోజ్(18), గద్దల కార్తీక్ (20) మృతదేహాలను సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సందర్శించారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. యువకుల అకాల మరణం చాలా దురదృష్టకరమని పేర్కొంటూ మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ ఈ కష్టకాలంలో తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కుటుంబ సభ్యుల దుఃఖాన్ని పంచుకుంటూ వారికి మనోధైర్యం కల్పించారు.

ప్రతి విద్యార్థికి చదివే సామర్థ్యం కల్పించాలి

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ప్రజాపక్షం/కొణిజర్ల : ప్రతి విద్యార్థికి చదివే సామర్థ్యం కల్పించాలని, చదివే సామర్థ్యం అందిస్తే జీవితాంతం ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మండల పరిదిలోని పల్లిపాడు లోని బస్ స్టేజీవద్ద గల ప్రాథమిక పాఠశాలను ఆయన శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ అమలులో భాగంగా పాఠశాలను సందర్శించారు. తరగతి గదులు తిరుగుతు విద్యాభోధనను గమనించారు. నాలుగు, ఐదవ తరగతి గదులలోని విద్యార్థులను ప్రత్యేకంగా పరిశీలించి విద్యార్థులను రైమ్స్ ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. బోర్డుపై ఇంగ్లీష్ అక్షరాలు, పదాలు, పద్యాలు వ్రాసి వాటి యొక్క ఉచ్చారణ అర్థం చేసుకుంటు తిరిగి చెప్పగలుగుతున్నారా? ధ్వనులనుబట్టి ఇంగ్లీష్ పదాలను గుర్తిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల సామర్థ్యాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతు ప్రతిరోజు విద్యార్థి గంటసేపు చదివే సామర్థ్యం పై అభ్యాసన చేసేలా సాంకేతిక పరిజ్ఞానంతో ఒక బుక్‌లెట్ తయారుచేయడం జరిగిందని అన్నారు. బుక్‌లెట్‌లోని అంశాలను తూచ తప్పకుండా ఉపాధ్యాయులు ఫాలో అవుతు పిల్లలు చదివే సామర్థ్యం పెంపొందించేలా కృషిచేయాలని అన్నారు. ఎఫ్రీచైల్డ్ రీడ్స్ కార్యక్రమ పర్యవేక్షణకు ఒక యాప్‌ను యూడిఐఎస్ తో అనుసంధానం చేయడం వలన ఎటువంటి డేటా ఎంట్రీ అవసరం ఉండదని అన్నారు. విద్యార్థి రీడింగ్ స్కిల్స్ ఏస్థాయిలో ఉన్నాయో? అప్‌డేట్ చేయాలని అన్నారు. మొదటిదశతోపాటు రెండో దశపై ఉపాధ్యాయులు శ్రద్ధపెడితే ఎఫ్రీచైల్డ్ రీడ్స్ కార్యక్రమం పరిపూర్ణంగా అమలు చేయవచ్చని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కొణిజర్ల తహశీల్దార్ అరుణ, సిఎంఓ ప్రవీణ్ కుమార్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పరిశ సీతారత్నం ట్రస్ట్ సేవలు అభినందనీయం

ప్రజాపక్షం/కొణిజర్ల : పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని పెద్దమునగాల హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు బి కృష్ణయ్య అన్నారు. మండల పరిదిలోని తనికెళ్ల, పెద్దమునగాల హైస్కూల్ పదోతరగతి విద్యార్థులకు పరిశసీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం పరీక్షా సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పదవీవిరమణ చేసిన పరిశపుల్లయ్య చదువుకునే విద్యార్థులకు అనేక విధాలుగా ఉపయోగపడుతున్నారని అన్నారు. చదువుకునే పేద విద్యార్థులకు ఆర్థికంగా సహాయసహకారాలు అందిస్తు ఉన్నతచదువులు చదువుకునేందుకు దోహదపడుతున్నాడని సొంతడబ్బుతో విద్యార్థులకు సహాయసహకారాలు అందించడం ఎంతో గొప్ప విషయం అని అన్నారు. పదవీవిరమణ పొందిన ఉద్యోగులు తమ సొంత కుటుంబసబ్యులపై మక్కువతో వారికి ఉపయోగపడతారు కాని పరిశపుల్లయ్య ఒక ఉపాధ్యాయుడిగా చదువుకునే విద్యార్థులను వెన్నుతట్టి ఆర్థికసహాయం అందిస్తూ ఉన్నతచదువులు చదువుకునే విధంగా ప్రోత్సహించడం గర్వించదగ్గ విషయం అని అన్నారు. విద్యార్థులు కృషి, పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించి తల్లితండ్రులకు, పాఠశాలకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో పెద్దమునగాల

సర్పంచ్ దేగల వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ సుంకర రాధాకృష్ణ, గ్రామపెద్దలు అచ్చన శ్రీనివాసరావు, నల్లమోతు నరసింహారావు, ఉపాధ్యాయులు శ్రీదేవి, నీలోఫర్ రామారావు, విజయనిర్మల, రాధారాణి, పద్మ, అనిల్, రాంబాబు, కృష్ణ, అరుణాకర్, తనికెళ్ల గ్రామపెద్దలు పసుమర్తి శంకర్‌రావు, సత్యనారాయణ, ఉపాధ్యాయులు ఎస్‌కె జకేరాబేగం, ఎం సురేష్‌కుమార్, జనార్ధన్, నాగమణి, లక్ష్మీ ప్రియ, లక్ష్మీ నారాయణ, డి వెంకటేశ్వర్లు, శివరాణి, ప్రభాకర్, రోజ్‌మేరీ, ఎస్ సునీత, కె సునీత, జి జగపతి, అనిత, పురుషోత్తమ్, రాజారత్నమ్, పాఫా పాల్గొన్నారు.

నిరుపేదల నుంచి రూ.మూడు కోట్లు వసూలు చేశారు..

-వెలుగుమట్ల భూ వివాదంలో 19 కేసులు నమోదు
-అడిషనల్ డిసిపి ప్రసాదరావు

ప్రజాపక్షం/ ఖమ్మం క్రైం : యుసిసిఆర్ఎల్ (ఎంఎల్) ఓపిడిఆర్ భూదాన్ కమిటీ సభ్యులమని తప్పుడు ప్రచారంతో వెలుగుమట్ల నిరుపేద బాధితుల నుంచి మూడు కోట్లు వసూలు చేసి మోసం చేశారని అడిషనల్ డిసిపి లా అండ్ ఆర్డర్ ప్రసాదరావు శనివారం తెలిపారు. భూదాన్ యజ్ఞ బోర్డు లెర్నిడ్ స్టాండింగ్ కౌన్సిల్ సమగ్ర విచారణలో నకిలీ పత్రాలు, అక్రమ కేటాయింపులుగా వెలుగు చూశాయని తెలిపారు. దీనికి సంబంధించి ఇప్పటికే 19 కేసుల్లో 21 మందిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి తొమ్మిది మందిని అరెస్టు చేసినట్లు వారిపై చట్టపరమైన చర్యలు కొనసాగుతున్నాయన్నారు. నిందితులంతా ఒక గ్యాంగ్‌గా ఏర్పడి తాము ఓపిడిఆర్ భూదాన్ కమిటీ సభ్యులమని తప్పుడు ప్రచారం చేసుకుని అమాయక ప్రజలను ప్రేరేపించి వారికి ఆశపెట్టి భూదాన్ భూముల్లో ఇంటి స్థలాలు ఏర్పాటు చేస్తామని ఒక్కొక్కరి నుంచి రూ. 50వేల నుంచి లక్ష వరకు వసూలు చేశారన్నారు. ఈ ముఠా సభ్యులపై గతంలో 15 కేసులు నమోదైనట్లు తెలిపారు. ఎవరైనా బాధితులు మోసపోయినట్లయితే ఫిర్యాదు చేయాలని తెలిపారు. దీనికి సంబంధించి ఖానాపురం హవేలీ, సత్తుపల్లి, కొణిజర్ల పోలీస్ స్టేషన్లలో కూడా కేసులు నమోదైనట్లు తెలిపారు. కొప్పెర వెంకన్న, కొట్టె బాసు, సంపంగి వెంకటాచలం, బల్లి శ్రీనివాసరావు, తాళ్లూరి కృష్ణ, బుడిగె రాములు, మంకిడి లింగరాజు, రాచకొండ నర్సింహాచారి, దండ లింగయ్య లను అరెస్టు చేసినట్లు అడిషనల్ డిసిపి తెలిపారు.

శ్రీ వెంకటేశ్వరస్వామి వారికి ప్రత్యేక పూజలు

ప్రజాపక్షం/ ఎర్రుపాలెం : తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన జమలాపురం శ్రీ వెంకటేశ్వరస్వామి వారికి శనివారం ప్రధానార్చకులు ఉప్పల శ్రీనివాస్‌శర్మ ఆధ్వర్యంలో పంచామృతాలతో సర్వాంగాభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ పద్మావతి అమ్మవారికి ఎన్టీఆర్ జిల్లా మొర్సుమల్లి గ్రామానికి చెందిన శ్రీధర నాగేశ్వరరావు, రాజేశ్వరమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు శ్రీధర రామారావు సోదరులు రూ.1లక్ష విలువ గల వెండి వక్షస్థల కవచం అలంకారం స్వయంగా తయారు చేయించి ఆలయ అధికారులకు అప్పగించారు.ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక ధర్మకర్త ఉప్పల విజయదేవశర్మ, ప్రధాన అర్చకులు, వేద పండితులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీ వెంకటేశ్వర సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం

ప్రజాపక్షం/ ఎర్రుపాలెం : మండల పరిధిలోని జమలాపురం శ్రీ వెంకటేశ్వర అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదానం చేశారు. దాతలు సహకారంతో ప్రతిరోజూ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, అన్నం పరబ్రహ్మ స్వరూపమని, దాతలు సహకరిస్తే ప్రతిరోజు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా నిర్వహిస్తామన్నారు. అన్నదానం చేయటం వలన వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు వారి కుటుంబాలపై ఉంటాయని సేవా సమితి అధ్యక్ష, కార్యదర్శులు బొబ్బా కృష్ణప్రసాద్, లక్కిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. శనివారం ఆలయానికి వచ్చిన భక్తులకు ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు గ్రామానికి చెందిన గుడిపూడి నరేష్, స్వప్న దంపతులు వారి కుమార్తె మనస్వి, విజయవాడకు చెందిన కొత్తపల్లి వివేక్ సాయి, ప్రభ వివాహం సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు కొడాలి విజయలక్ష్మీ దేవి, ఉపాధ్యక్షులు గిరిజా లక్ష్మీ , ఈశ్వర్‌చంద్ర, విద్యసాగర్, కార్యదర్శి ఎల్వి నారాయణరెడ్డి, సహాయ కార్యదర్శి చింతా కిషోర్, కోశాధికారి వీరమాచనేని వెంకటకృష్ణ, లీలాకృష్ణ, అల్లూరి విష్ణుమూర్తి, చొప్పవరపు శ్రీనివాసరావు, సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్లు త్వరగా పూర్తిచేయాలి

ప్రజాపక్షం/కొణిజర్ల : ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఈనెల చివరికల్లా తప్పనిసరిగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మండలపరిదిలోని చిన్నగోపతి శనివారం ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణాలను తనిఖీ చేశారు. ఇంటి నిర్మాణం చేసిన భార్యాభర్తలను కలెక్టర్ శాలువాలతో సన్మానించారు. ఇండ్ల నిర్మాణం ఎట్టిపరిస్థితుల్లోను పెండింగ్ ఉండొద్దని అన్నారు. వీలైనంత త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో హౌసింగ్ పిడి శ్రీనివాసరావు, డిఈ శ్రీరామ్‌రెడ్డి, ఎంపిడీఓ వర్ష, తహశీల్దార్ అరుణ, ఎంపీఓ ఉపేంద్రయ్య, ఏఈ ఉమామహేశ్వరరావు, కాంగ్రేస్ నాయకులు నారాయణరావు, ఆర్ఐ రమేష్, పంచాయతీ కార్యదర్శి రేఖ, జిపిఓ పాల్గొన్నారు.

స్త్రీ గౌరవం సమాజ అభివృద్ధికి పూనాది

ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ : సృష్టి, గమనానికి కేంద్రబిందువైన స్త్రీకిచ్చే గౌరవంతోనే సమాజ అభివృద్ధికి పూనాదని కళాశాల డైరెక్టర్ శ్రీవిద్య అన్నారు. శనివారం ఖమ్మంరూరల్ మండలం పొన్నెకల్లు పంచాయతీపరిధిలోని శ్రీ చైతన్య కళాశాలలో మహిళాదినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...మగవారికంటే తాము ఎందులోనూ తక్కువకాదంటూ మహిళలు విద్య, సాంకేతికత, వ్యాపారం వంటి అనేక రంగాల్లో విశేష విజయాలు సాధిస్తూ దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. అలాగే మహిళా దినోత్సవం కేవలం శుభాకాంక్షలు చెప్పుకునే రోజు మాత్రమే కాకుండా మహిళల హక్కులు, గౌరవం, సమాన అవకాశాలను గుర్తు చేసుకునే రోజు అని పేర్కొన్నారు. అనంతరం మహిళా సిబ్బంది, విద్యార్థినిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె. లక్ష్మీ నారాయణ, అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసర్ వైశాలి, డాక్టర్ జ్యోతి, డాక్టర్ ప్రణతి, పద్మజ, డీన్ డాక్టర్ వి. సుదర్శన్, టిపిఓ డాక్టర్ రాజేష్, ఎలక్ట్రికల్ విభాగాధిపతి కృష్ణప్రసాద్, డాక్టర్ చార్యులు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి

ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ : విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, సర్పంచ్ బండి సతీష్ అన్నారు. శనివారం ఖమ్మంరూరల్ మండలంలోని ఆరెంపుల గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల పదవతరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ...పది పరీక్షలను భయంతో కాకుండా రేపటి భవిష్యత్తు దిక్సూచిగా కష్టపడి రాసి మంచి ఫలితాలను సాధించాలని సూచించారు. అలాగే పరీక్షఫ్యాడ్లు, పెన్సిల్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ షేక్ దావూద్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు బండి జగదీష్, వార్డు సభ్యులు పప్పుల రమణ, బొడ్డు కనకయ్య, తంగెళ్లపల్లి లక్ష్మి నారాయణ, కందుల భాస్కర్, సిపిఎం నాయకుడు పెరుమాళ్లపల్లి మోహన్‌రావు, హెచ్ఎం సత్యనారాయణ, ఉపాధ్యాయులు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

వెలుగుమట్ల భూ ఆక్రమణలో ఐదుగురుపై కేసు నమోదు

ప్రజాపక్షం/కొణిజర్ల : వెలుగుమట్ల భూముల ఆక్రమణ కేసులో ఐదుగురుపై కొణిజర్ల పోలీస్ స్టేషన్‌లో కేసునమోదు చేసినట్లు కొణిజర్ల ఎస్సై జి సూరజ్ శనివారం తెలిపారు. మండల పరిదిలోని పెద్దమునగాల గ్రామానికి చెందిన పరికపల్లి వెంకటేశ్వర్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏన్కూర్‌కు చెందిన పొన్నబోయిన బేబీ ((గ్రామదీపిక), కల్తీ రామచంద్రయ్య, యుసిసిఆర్ఐ(ఎంఎల్) జిల్లా కార్యదర్శి తాళ్లూరి కృష్ణ, కొప్పెర వెంకన్న లపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ఖమ్మం జిల్లా ఖానాపురం హవేలి మండలంలోని వెలుగుమట్ల రెవిన్యూ పరిదిలో సర్వేనెంబర్ 147, 148, 149 లో సుమారు 62 ఎకరాల భూదాన్ భూమి ఉన్నదని దానిని ప్రభుత్వం ప్లాట్లు చేసి పేద ప్రజలకు అప్పగించేందుకు తమకు అప్పజెప్పారని యుసిసిఆర్ఐ(ఎంఎల్) సంస్థలో మీపేరు నమోదు చేసుకొని రూ 40 వేలు డబ్బులు కడితే ఒక్కొక్కరికి 100 చదరపుగజాలు స్థలానికి జిల్లా కలెక్టర్ ద్వారా మీకు పట్టాలు వస్తాయని నమ్మించారని తెలిపారు. పెద్దమునగాల గ్రామానికి చెందిన తలారి రామకృష్ణ, పిట్టల శ్రీను కూడా నమ్మబలకగా గ్రామానికి చెందిన కోట బాలు, తేళ్లూరి ప్రసాద్, సుంకర రాధాకృష్ణ, పిట్టల అనూష, బండారు రమాదేవి, గార్లపాటి నిర్మల, కట్ల రాజమ్మ, తోపాటు సుమారు 30 కి పైగా ఒక్కొక్కరు రూ 40 వేలు చొప్పున చెల్లించారని తెలిపారు. డబ్బులు చెల్లించినవారు 2021 నుంచి వెలుగుమట్లలో స్థలం చూపించమని అడుతుండగా ఇంతవరకు స్థలం చూపించలేదని ఎన్నిసార్లు అడిగినా దాటవేస్తు వస్తున్నారని తెలిపారు. గట్టిగా అడగడంతో బూతులు తిడుతు మీ దిక్కున్న చోట చెప్పుకోండని బెదిరిస్తున్నారని తెలిపారు.దీంతో వారిపై ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు. వారిపై కొణిజర్ల పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సూరజ్ తెలిపారు.

మొక్కల సంరక్షణపై విద్యార్థులకు అవగాహన

ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ : ఏదులాపురంమున్సిపాలిటీ 31వ వార్డులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొక్కల సంరక్షణపై విద్యార్థులకు శనివారం అవగాహణ కల్పించారు.ఈ కార్యకమానికి సీక్రెట్ ఆఫ్ నేచర్ సంస్థ నిర్వాహకుడు దుశ్చర్ల సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయనను పాఠశాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అలాగే పదవతరగతి విద్యార్థులకు మాజీ ఎస్ఎంసి చైర్మన్ నారపాటి రవి తన సొంతం డబ్బులతో పరీక్షా సామాగ్రిని ఎస్ఐ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ఇప్పించారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్‌ఫారెస్ట్ ఆఫీసర్ రామారావు, పాఠశాల ఉపాధ్యాయులు గడ్డయ్య, లలిత తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

- ట్రాన్స్ జెండర్స్ స్వయం ఉపాధి పొందాలి
- ఎంఎల్ఏ కూనంనేని

ప్రజాపక్షం/ కొత్తగూడెం : దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని, ట్రాన్స్ జండర్స్ సమాజంలో ఎలాంటి వివక్షను ఎదుర్కోకుండా స్వయం ఉపాధి పొందాలని, ఇందుకోసం ప్రభుత్వం సబ్సిడీ రుణాలను అందిస్తుందని కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. జిల్లా సంక్షేమాధికారి స్వర్ణలత లెనీన అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని దివ్యాంగులకు ఉపకరణాలు, దివ్యాంగ వివాహక ప్రోత్సాహకాలు, ట్రాన్స్ జెండర్‌కు సబ్సిడి రుణాలు ఎంఎల్ఏ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు దినచర్యలో ఎంతగానో ఉపయోగపడతాయని, లబ్దిదారులు వాటిని జాగ్రత్తగా వినియోగించుకోవాలన్నారు. రెట్రో ఫిట్టెడ్ మోటరా స్కూటీలు అర్హులైన వారికి సిఎస్ఆర్ ద్వారా కూడా అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ట్రాన్స్ జెండర్స్ స్వయంగా ఉపాధి పొందాలని, ఇందు కోసం ప్రభుత్వం నుండి సబ్సిడి రుణాలు అందుతాయని చెప్పారు. ఇందులో భాగంగా ప్రస్తుతం ఐదుగురు ట్రాన్స్ జెండర్స్‌కు సబ్సిడి రుణాలు అందినట్లు తెలిపారు. మొత్తం రెట్రో పిట్టెండ్ స్కూటీలు 25, బ్యాటరీ ట్రై సైకిళ్లు 7, బ్యాటరీ విల్‌చైర్స్ 7, దివ్యాంగుల ఆర్థిక పునరావాస సబ్సిడి 8 మందికి, వివాహ ప్రోత్సహాక బహుమతి 8 మందికి, ట్రాన్స్ జెండర్స్ ఆర్థిక పునరావాస సబ్సిడి 5 గురికి అందిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వేణుగోపాలరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, కార్పొరేటర్ శ్యామల, దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు గుండెపూడి సతీష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

సమాజాభివృద్ధికి మహిళలు ఆదర్శంగా నిలవాలి

- కలెక్టర్ అంకిత్
- పని ప్రదేశాల్లో మహిళా రక్షణ చర్యలు : మేయర్ గణేష్

ప్రజాపక్షం/భద్రాచలం : సమాజాభివృద్ధికి మహిళలు కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఐడిఓసిలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యాతిథిగా విచ్చేసిన ఆయన జ్యోతి ప్రజ్వల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సమాజ పురోగతికి మహిళల పాత్ర ఎంతో కీలకం అన్నారు. మహిళా సంక్షేమ కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని చెప్పారు. ప్రతీ రంగంలో మహిళలు ముందుకొచ్చి తమ శక్తి సామర్థ్యాలను నిరూపించుకోవాలన్నారు. అనంతరం మేయర్ మూడ్ గణేష్ మాట్లాడుతూ లింగ వివక్ష తొలగింపు కుటుంబ వ్యవస్థ నుండే ప్రారంభం కావాలని, తల్లిదండ్రుల ఆలోచన విధానం మారినప్పుడే సమాజంలో మార్పు వస్తుందన్నారు. పని ప్రదేశాల్లో మహిళలకు వేదింపులు ఎదుర్కోకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన మహిళలను సన్మానించారు. అదే విధంగా గ్రామ పంచాయితీ, కార్పోరేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లను, కార్పోరేటర్‌లను సన్మానించారు. మహిళా శిశు సంక్షేమాధికారి స్వర్ణలత లెనినా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, వివిధ శాఖల మహిళా అధికారులు, మహిళా కార్పొరేటర్లు, మహిళా సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు మహిళా సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడిగా మారిన ఎంపిడిఓ యర్రయ్య

ప్రజాపక్షం/నేలకొండపల్లి : ఎంపీడీఓ యం.యర్రయ్య ఉపాధ్యాయుడిగా మారి పాఠాలు బోధించారు. విద్యార్థుల ప్రగతిని పరిశీలించారు. నోట్ పుస్తకాలను తనిఖీ చేశారు. బోర్డు పై అక్షరాలు వ్రాసి, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వారి తో పాటు కలిసి బోజనాలు చేశారు. నేలకొండపల్లి మండలం లోని ముజ్జుగూడెం ప్రాథమిక పాఠశాలను శనివారం ఎంపీడీఓ యం.యర్రయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. తరగతి గదులకు వెళ్లి ఉపాధ్యాయుడు గా మారి విద్యార్థుల కు పాఠాలు బోధించారు. బోర్డు పై వ్యాక్యం వ్రాసి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వారి ప్రగతి సామర్థ్యాలను పరిశీలించారు. నోట్ పుస్తకాలను తనిఖీ చేశారు. బోధన గురించి విద్యార్థుల పలు విషయాలు అడిగి వివరాలు సేకరించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఏ తరగతి గదిలో కూడ వ్యర్థాలు కనిపించవద్దన్నారు. టాయిలెట్స్ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. విద్యార్థులకు ఇంటి వద్ద ఉన్నామనే భావన కలిగేలా పాఠశాలలు ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి బాలిన చలపతిరావు, సర్పంచ్ బొడ్డు వసంత, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

9న అథ్లెటిక్స్ ఎంపికలు

ప్రజాపక్షం/పాల్వంచ : పాల్వంచ శ్రీనివాస కాలనీలోని స్పోర్ట్స్ అథారిటీ స్టేడియంలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 9వ, తేదీన అథ్లెటిక్స్ ఎంపికలను నిర్వహిస్తున్నామని అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కే. మహీధర్ శనివారం తెలిపారు. పోటీలలో ప్రతిభ కనభరిచిన ఈనెల 15వ, తేదీన హన్మకొండ జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగే తెలంగాణ రాష్ట్ర రిలే కార్నివాల్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక చేస్తామన్నారు. 14 సంవత్సరాల లోపు బాలబాలికలకు 60 మీటర్లు, 600 మీటర్లు, 20 సంవత్సరాలలోపు వారికి 100 మీటర్లు, 400 మీటర్లు పరుగు పందెం నిర్వహించనున్నామన్నారు. 9న ఉదయం 8 గంటలకు గ్రౌండ్‌లో కోచ్ నాగేందర్ వద్ద రిపోర్ట్ చేయాన్నారు. వివరాలకు 9963659598 సంప్రదించండి

హామీలను నిలబెట్టుకుంటా..

ప్రజాపక్షం/పాల్వంచ : కొత్తగూడెం కార్పోరేషన్ పరిధి పాల్వంచ 44వ, డివిజన్‌లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన హామీలను నిలబెట్టుకొంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కార్పోరేటర్ వీసం శెట్టి విశ్వేశ్వరరావు అన్నారు. కొత్తగూడెం కార్పోరేషన్ ప్రజాపాలన, ప్రగతి ప్రణాళికను వీసంశెట్టి ఆధ్వర్యంలో డివిజన్‌లో రెండవ రోజు శనివారం నిర్వహించారు. ఈ సంధర్భంగా కార్మికులతో వీధులను శుభ్రం చేయించారు. డ్రైనేజీలలో చెత్తా చెదారం, మురుగును తొలగించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్థానిక శాసన సభులు కూనంనేని సాంబశివరావు సహకారంతో డివిజన్‌ను అభివృద్ధి చేసుకొందామని అన్నారు. ఇప్పటికే వందలాది కోట్ల నిధులను మంజూరు చేయించి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కొమ్మవరపు ఆదాం, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలన తో గ్రామాల అభివృద్ధి

ప్రజాపక్షం/నేలకొండపల్లి : ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంతో గ్రామాలు అభివృద్ధి చెందుతాయని మంగాపురం తండా సర్పంచ్ ధీరావత్ అశోక్ రాణి పేర్కొన్నారు. శనివారం రెండో రోజు పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం ను విజయవంతం చేయాలని కోరారు. 99 రోజుల పాటు జరిగే అభివృద్ధి కార్యక్రమాలతో పల్లెలు రూపురేఖలు మారనున్నాయని అన్నారు. గ్రామాభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చెరువుమాధారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, ఉప సర్పంచ్ డి.నాగరాజు, పంచాయతీ కార్యదర్శి రాధాకృష్ణ, వార్డు సభ్యులు, సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

డిజిటల్ పంటల సర్వేను శరవేగంగా పూర్తి చేయాలి

ప్రజాపక్షం/నేలకొండపల్లి : డిజిటల్ పంటల సర్వే ను శర వేగంగా పూర్తి చేయాలని కూసుమంచి వ్యవసాయ సహాయ సంచాలకులు యం. సతీష్ సూచించారు. మండలం లోని ముజ్జుగూడెం, భైరవునిపల్లి లో పంటల సర్వే నమోదు ను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. వాలంటీర్ల కు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పాలేరు డివిజన్ లో డిజటల్ పంటలు సర్వేను సకాలంలో పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. క్షేత్ర స్థాయిలో పంటల నమోదు ను ఎప్పటికప్పుడు ఏవోలు పర్యవేక్షించాలని సూచించారు. వరి పంటలలో తెగుళ్ల పై అప్రమతంగా ఉండాలని సూచించారు. అనంతరం రైతు వేదిక లో చెత్త చెదారం ను తొలిగించే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల వ్యవసాయాధికారి యం.రాధ, వ్యవసాయ విస్తీరణాధికారులు, రైతులు పాల్గొన్నారు.

త్వరలో భద్రగిరి మార్ట్ ప్రారంభం

ప్రజాపక్షం/భద్రాచలం : నాణ్యమైన ఉత్పత్తులను అందించేందుకు పట్టణంలో త్వరలో భద్రగిరి మార్ట్ ప్రారంభం కాబోతోందని ఐటిడిఏ పిఓ రాహుల్ తెలిపారు. శనివారం మార్ట్ పనులను ఆయన పరిశీలించారు. సేంద్రీయ ధాన్యాలు ఇక్కడ విక్రయించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. వీటితో పాటు పచ్చళ్లు, బ్యాంగులు, తేనె, మిల్లెట్ బిస్కెట్లు, లడ్డూలు కూడా ఇక్కడ విక్రయాలు సాగుతాయన్నారు. అదేవిధంగా నిత్యవసర సరుకులను కూడా ఇక్కడ సరసమైన ధరలకు విక్రయించేందుకు చర్యలు చేపడతున్నట్లు చెప్పారు. మార్ట్ నిర్వహణకు సలహాలు, సూచనలు అందించాలని, చక్కటి లోగోను కూడా ఏపిఓజి.బిసిఎం@జిమెయిల్ .కామ్‌కి మెయిల్ చేయాలని, 7780310977 నెంబర్‌కు పంపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ జనరల్ డేవిడ్ రాజ్ పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి ఆర్థికసాయం

ప్రజాపక్షం/అశ్వాపురం: మండల పరిధిలోని నెల్లిపాక బంజరు గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థిని బలుసు అరుణ పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం అందించారు. పాఠశాల విద్యార్థుల రవాణా సౌకర్యం కోసం ఆటో కొనుగోలు నిమిత్తం రూ 20వేలను గ్రామ పంచాయితీ సర్పంచ్ మంద్రు వెంకట రామకృష్ణకి అందజేశారు. ఈసందర్భంగా పాఠశాల పట్ల తనకు ఉన్న అభిమానం, గ్రామానికి తన వంతు సేవ చేయాలనే ఉద్దేశంతో ఈ సహాయం అందిస్తున్నట్లు బలుసు అరుణ తెలిపారు. ఈసందర్భంగా సర్పంచ్ మంద్రు వెంకట రామకృష్ణ బలుసు అరుణ ఈ ఉదాయ సహాయాన్ని గ్రామ పంచాయితీ అభినందిస్తూ, వారి కుటుంబ సభ్యులందరికీ గ్రామ పంచాయితీ తరపున, గ్రామ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పూర్వ విద్యార్థులు ఈ విధంగా ముందుకు రావడం పాఠశాల అభివృద్ధికి ఎంతో దోహదం చేస్తుందని వారు పేర్కొన్నారు.

ప్రజాపాలనలో పచ్చదనం పరిశుభ్రత

ప్రజాపక్షం/భద్రాచలం : ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల్లో భాగంగా శనివారం ఐటిడిఏ ప్రాంగంలో పరిశుభ్రత, పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐటిడిఏ ఆవరణలో పిల్లల పార్కు, ఐటిడిఏ వెనుక భాగం, వివాస గృహాల ఆవరణలో అధికారులు సిబ్బంది కలిసి పచ్చదనం పరిశుభ్రత ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఏపిఓ జనరల్ డేవిడ్ రాజ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భాగంగా పెండింగ్ ఫైళ్లు, అసంపూర్ణ నిర్మాణ పనులు, మరమ్మత్తులు చేయాలని, పనికిరాని వస్తువులు కార్యాలయాల నుండి తొలగించాలని, ప్రతీ సెక్షన్ చూపరులకు ఆకట్టుకునేలా ఉండాలని చెప్పారు. ఐసిడిఎస్ సిడిపిఓ జ్యోతి ఆధ్వర్యంలో సూపర్వైజర్లు, సిబ్బంది పరిసరాలు శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఇఇ మధుకర్, ఏఓ రాంబాబు, ఏసిఎం రమేష్, వేణు, గన్య, ఆదినారాయణ, అనసూయ, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

మధ్యవర్తిత్వం ద్వారా కేసులు సత్వర పరిష్కారం



-రాష్ట్ర హైకోర్టు జడ్జి సూరేపల్లి నంద
-40 గంటల మీడియేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన హైకోర్టు జడ్జిలు

ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : మధ్యవర్తిత్వం ద్వారా కేసులకు సత్వర పరిష్కారం లభిస్తుందని ఇరు పక్షాలకు ఆమోదయోగ్యంగా సమస్యలు పరిష్కారం అవుతాయని, రాష్ట్ర హైకోర్టు జడ్జి, తెలంగాణ మీడియేషన్ ఆర్బిట్రేషన్ కేంద్ర మెంబర్, బోర్డ్స్ ఆఫ్ గవర్నర్స్ సూరేపల్లి నంద తెలిపారు. రాష్ట్ర హైకోర్టు జడ్జిలు, తెలంగాణ మీడియేషన్, ఆర్బిట్రేషన్ కేంద్ర మెంబరు సూరేపల్లి నంద, కె. శరత్, ఖమ్మం ప్రిన్సిపల్ డిస్ట్రిక్ సెషన్స్ జడ్జి, జిల్లా లీగర్ సర్వీస్ అథారిటీ చైర్మన్ జి. రాజగోపాల్, తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ మెంబరు సెక్రటరీ సిహెచ్ పంచాక్షరీలు శనివారం ఖమ్మం జిల్లా కోర్టు ప్రాంగణంలోని న్యాయ సేవా సదన్‌లో న్యాయవాదుల కోసం నిర్వహిస్తున్న 40 గంటల మీడియేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర హైకోర్టు జడ్జి సూరేపల్లి నంద మాట్లాడుతూ కోర్టులలో పెరిగిపోతున్న పెండింగ్ కేసుల దృష్ట్యా మీడియేషన్ ద్వారా కొన్ని సమస్యలను ఇరు పక్షాలు స్నేహపూరిత వాతావరణంలో పరిష్కరించుకోవడం చాలా కీలకమన్నారు. మీడియేషన్ ద్వారా త్వరగా న్యాయం లభించడంతో పాటు ఇరు పక్షాల మధ్య ఉన్న సంబంధాలు పాడవకుండా ఉంటాయని తెలిపారు. మీడియేషన్ యాక్ట్ ద్వారా ఈ ప్రక్రియకు చట్టబద్ధత కల్పించడం జరిగిందన్నారు. న్యాయవాదులకు మీడియేషన్‌పై అవగాహన కల్పించాలనే లక్ష్యంతో 40 గంటల కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. మీడియేషన్‌లో ఇరు పక్షాలు స్వచ్ఛందంగా పాల్గొనాల్సి ఉంటుందని, మీడియేటర్ తప్పనిసరిగా నిష్పక్షపాతంగా, గోప్యంగా వ్యవహరించాలన్నారు. కుటుంబ వివాదాలు,ఆస్తి తగాదాలు, వ్యాపార విబేధాలు, సేవలకు సంబంధించిన కేసులు, చైల్డ్ కస్టడీ, తల్లిదండ్రుల మెయింటినెన్స్ కేసుల వివాదాలు మీడియేషన్ ద్వారా వేగంగా పరిష్కరించుకునే అవకాశం ఉంటుందన్నారు. సెక్షన్ 89 సిపిసి ప్రకారం మీడియేషన్ ద్వారా పరిష్కృతమయ్యే కేసులను కోర్టులు రిఫర్ చేయాలన్నారు. హైకోర్టు జడ్జి కె. శరత్ మాట్లాడుతూ చిన్న చిన్న కారణాలతో కేసులు చాలా రోజుల పాటు పెండింగ్‌లో ఉంటున్నాయని అటువంటి కేసులు లిటిగేషన్ పెంచకుండా మీడియేషన్ ద్వారా పరిష్కరించుకోవాలన్నారు. మీడియేషన్ ఇరు వర్గాల అంగీకారంతో జరగాలని ఏ ఒక్కరిని బెదిరించరాదన్నారు. రాష్ట్రంలో పది శాతం కేసులు మీడియేషన్ ద్వారా పరిష్కారం అవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత్ పాటిల్, జిల్లా న్యాయమూర్తులు, న్యాయవాదులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పామాయిల్, కొబ్బరితోట దగ్ధం

ప్రజాపక్షం/ బోనకల్ : మండల పరిధిలోని రాయన్నపేట గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తు లు పామాయిల్, జామ, నిమ్మ, కొబ్బరి తోటకు నిప్పు పెట్టారు. గ్రామానికి చెందిన పోతురాజు లావణ్య అనే రైతు మూడేళ్ల క్రితం మూడు ఎకరా ల్లో పామాయిల్ సాగు చేశాడు. అందులోనే అం తర పంటగా నిమ్మ, జామ, కొబ్బరి మొక్కలు వేశాడు. పామాయిల్ కాపుకు వచ్చే దశలో గురు వారం మధ్యాహ్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు పామాయిల్ తోటకు నిప్పంటించారు. సమాచారం తెలుసుకున్న లావణ్య అక్కడకు వెళ్లి చూడగా చెట్లన్ని దగ్ధమై ఉండడంతో కన్నీటి పర్యంతమయ్యారు. అక్కడ గేదెలు కాచుకుంటున్న ఓ వ్యక్తిపై అనుమానంతో మందలించగా అతను నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఎఈవో దగ్ధమైన పంటను పరిశీలించారు. నష్టపోయిన రైతుకు పరిహారం అందించి ఆదుకోవాలని స్థానికులు కోరారు.

యెనాథన్‌కు నివాళి

ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ : ఇటీవల మృతి చెందిన ఏదులాపురం మున్సిపాలిటీ 30వ వార్డులోని డిబిఆర్‌నగర్1కు చెందిన పాల్వాయి యెనాథన్ దశదిన కర్మను శనివారం నిర్వహించారు. దీనికి సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... చిన్న వయసులో మృతి చెందడం ఎంతో బాధకరం అన్నారు. సిపిఐ పార్టీ తరుపున అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు భరోసానిచ్చారు. కార్యక్రమంలో 28వ వార్డు కౌన్సిలర్ దండి రంగారావు, 30వ వార్డు కౌన్సిలర్ దండి శ్రీజ, సిపిఐ నాయకుడు యోబుకుమార్ పాల్గొన్నారు.

భూదాన్ బాధితులకు అండగా ఉంటాం

-మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : వెలుగుమట్ల భూదాన్ బాధితులకు బిఆర్ఎస్ పార్టీ తరుపున అండగా ఉంటామని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ భరోసా కల్పించారు. అంబేద్కర్ భవనంలో ఆశ్రయం పొందుతున్న వెలుగుమట్ల భూదాన్ బాధితులను మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ శనివారం పరామర్శించారు. వారితో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడుతూ పునరావాస కేంద్రాల నుంచి బాధితులను వెళ్లగొట్టే ప్రయత్నాలను ప్రభుత్వం చేస్తుందన్నారు. నిరుపేదలు కట్టుకున్న గూడును కూల్చివేసి రోడ్డున పడేసిన ప్రభుత్వం ఇప్పుడు పునరావాస కేంద్రాల నుంచి బయటకు పంపే కుట్ర పన్నుతుందన్నారు. బాధితులకు పూర్తి న్యాయం జరిగేంత వరకు పునరావాస కేంద్రం నుంచి బయటకు వెళ్లే ప్రసక్తి లేదన్నారు. బాధితులకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, ఇండ్లు కోల్పోయిన జాగాలోనే బాధితులకు వంద గజాల స్థలం, ఐదు లక్షలు ఇచ్చి ఇండ్లు కట్టించాలని డిమాండ్ చేశారు. ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇప్పుడు నిరుపేదల సమస్యలను విస్మరించిందన్నారు. ప్రభుత్వం బాధితులను విడగొట్టేందుకు చేస్తున్న కుట్రలకు బలి కావద్దని బాధితులకు సూచించారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ ఆదేశాను సారం పువ్వాడ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాధితులకు అండగా ఉంటున్నామన్నారు. వారికి భోజన వసతి, వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామన్నారు. హెల్త్ చెకప్‌లతో పాటు అవసరమైన మందులను ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. పార్టీ నాయకులతో కలిసి బాధితులకు స్వయంగా పువ్వాడ అజయ్‌కుమార్ భోజనాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో మమత సంస్థల డైరెక్టర్ పువ్వాడ నరేన్, నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, డిసిసిబి మాజీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, ఆర్‌జెసి కృష్ణ, కార్పొరేటర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ

ప్రజాపక్షం/వైరా: అంతర్జాతీయ మహిళా శుభాకాంక్షలు మహిళా దినోత్సవం సందర్భంగా వైరా మున్సిపాలిటీ తొలి మహిళా చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాపా చంద్రకళ మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళల పాత్ర ఎనలేనిదని ఆమె కొనియాడారు. ప్రపంచంలో రోజురోజుకు మారుతున్న టెక్నాలజీ అనుగుణంగా అన్ని రంగాల్లో కూడా మహిళలు దూసుకెళుతున్నారు. తల్లి రూపంలో భార్య రూపంలో కూతురుగా, ఫ్రెండ్‌గా, ఆప్తురాలిగా లైఫ్‌లోని ప్రతి దశలో మనతో పాటు నడుస్తూ సక్సెస్‌కు మూలకారణమైన ప్రతి మహిళకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు. వైద్య వృత్తిలో ఉన్న నేను ఈ రోజు రాజకీయాల్లో మున్సిపాల్ చైర్‌పర్సన్‌గా ఉండటం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. రాజకీయాల్లో కూడా మహిళలు ఎక్కడ కూడా వెనుకడుగు వేయని పరిస్థితి ప్రస్తుత సమాజంలో ఉందని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం మహిళలు పెద్ద ఎత్తున ఉద్యమిస్తున్నారని, అదేవిధంగా గగనా స్థలంలోకి సైతం మహిళలు వెళుతున్న పరిస్థితి ఈ రోజు ఉందని ఆమె అన్నారు. అక్కడక్కడ జరుగుతున్న మహిళలపై దాడులను పూర్తిస్థాయిలో అరికట్టాలని ఆమె కోరారు.

ఖమ్మం జిల్లా డాక్టర్స్ సెల్ అధ్యక్షునిగా డాక్టర్ కాపా మురళీకృష్ణ

ప్రజాపక్షం/వైరా: ఖమ్మం జిల్లా డాక్టర్స్ సెల్ అధ్యక్షులుగా డాక్టర్ కాపా మురళీకృష్ణకు నియామక పత్రాన్ని తెలంగాణ రాష్ట్ర డాక్టర్స్ సెల్ అధ్యక్షులు రాజీవ్‌రెడ్డి శనివారం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ డాక్టర్స్ సెల్ జిల్లా అధ్యక్షులుగా నియమించిన తెలంగాణ రాష్ట్ర డాక్టర్స్ సెల్ అధ్యక్షులు రాజీవ్‌రెడ్డికి, నియామకానికి సహకరించిన జిల్లా మంత్రివర్యులు భట్టివిక్రమార్క మల్లు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి, పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాఆమిరెడ్డి, శాసనసభ సభ్యులు మాలోతు రాందాస్‌నాయక్, మట్టా రాగమయి, జిల్లా కాంగ్రేస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్‌లకు ధన్యవాదాలు కృతజ్ఞలు తెలిపారు. కాంగ్రేస్ పార్టీ పటిష్టపరిచేందుకు అహర్నిశలు కృషి చేస్తానని, పార్టీ అభివృద్ధికి ఎల్లవేళలగా పాటుపడతానని, కాంగ్రేస్ పార్టీ పిలుపు మేరకు అన్ని కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా కాంగ్రేస్ నాయకులు రంగా జనార్ధన్, కాంగ్రేస్ నాయకులు తోటకూర శ్రీకాంత్, గంగవరపు కిషన్‌రాయిలు పాల్గొన్నారు.

జింకలగూడెం అభివృద్ధి నా ధ్యేయం

ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

ప్రజాపక్షం/వైరా: వైరా మండలం తాటిపూడి గ్రామపంచాయతీ పరిధిలోని జింకలగూడెంలో శనివారం ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ గ్రామ సర్పంచ్ జవ్వాజి అశ్విని నాగరాజుతో కలిసి రెండు ఇందిరమ్మ ఇళ్ళు గృహప్రవేశాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ ఇందిరమ్మ పాలనలో ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతుందని అన్నారు. జింకలగూడెం అభివృద్ధి నా ధ్యేయం, ఇచ్చిన మాట ప్రకారం గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తాను, గ్రామంలో ఒక్క రేకుల ఇళ్లు లేకుండా ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తాం, మీ గ్రామ సర్పంచ్ విద్యావంతురాలు, యువకురాలు నిత్యం మీకు అండగా ఉంటుంది. సమస్యను తెలుసుకుంటే ఆ క్షణం అక్కడే వాలుతుంది. సమస్య పరిష్కారం చేస్తుందని తెలిఆపరు. గ్రామంలో ప్రతి సమస్యను పరిష్కరిస్తాను, సిసి రోడ్ల నిర్మాణం, డ్రైనేజీలు ఏర్పాటు, ఆపద ఉన్న ప్రతి కుటుంబానికి అండగా ఉంటాను, మీ ప్రభుత్వం మీరు ఎన్నుకున్న ప్రభుత్వం, మీకు పనిచేసి తీరుతామని ఆయన అన్నారు. ఏ సమస్య ఉన్న సర్పంచ్ జవ్వాజి అశశ్వినికి చెప్పండి నేను పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, ఎంపిడివో సక్రియ, తహశీల్దార్ సురేష్‌బాబు, ఎంపివో రాజేశ్వరి, మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, సర్పంచ్‌లు మేడూరు రామారావు, ఆళ్ల వెంకట్రావు, ఉప సర్పంచ్ షేక్ ఇస్మాయిల్, మండల కాంగ్రేస్ అధ్యక్షుడు వెంకటనర్సిరెడ్డి, జవ్వాజి కృష్ణయ్య, జయరాజు, తాతా నిర్మల, దాసరి దానియేలు, బిడికె.రత్నం, దొడ్డా పుల్లయ్య, జవ్వాజి నాగరాజు, వీరంశెట్టి సీతారాములు, పమ్మి అశోక్, పల్లపు కొండలు, జవ్వాజి వెంకటేశ్వరరావు, దుగ్గిరాల శ్రీనివాసరావు, బండి కోటయ్య, షేక్ ఉమ్మర్, షేక్ అల్లా, చిత్తారు కృష్ణ, షేక్ మీరా, పాపగంటి వెంకటేశ్వర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఫీల్డ్ అసిస్టెంట్, ఆశా వర్కర్లు, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం పరిశీలన

ప్రజాపక్షం/వైరా: వైరా మున్సిపాలిటీ 12వ వార్డులో ఆ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్ శనివారం అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాదినేని సునీత అంగన్‌వాడీ కేంద్రంలో ప్రతి నెల మొదటి సంవత్సరం 10 నెలల చిన్న పిల్లలకు వ్యాక్సినేషన్ కార్యక్రమం, తల్లి పిల్లలకు బాలామృతం, కోడిగుడ్ల పంపిణీ కార్యక్రమం ఏ విధంగా జరుగుతుంది అని తెలుసుకొని రిజిస్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్న పిల్లల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, ఇవి ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ సుజాత, ఆర్పి బుడిగి సునీత, ఏఎన్ఎం శ్రీలత, ఆశా వర్కర్ మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.